Vol. VI

Book 4

22nd March, 1984

Thursday

2 Chaitra, 1906 S. E.

THE ANDHRA PRADESH

Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

PAGES

1. Oral Answers To Questions 311
2. Short Notice Questions And Answers 340
3. Written Anwers to Questions 345
4. Business of the House 357
5. Matters Under Rule 329

   Re: Arrest of News Today Correspondent At Adilabad. 358

   Re: Retrenchment of Employees in Setwin Organization. 367
6. Business of the House. 381
7. Personal Explanation By Dr. Y. S. Rajasekhara Reddy, M. L. A.

   Re: Andhra Pradesh Carbides. 382

(Contd on 3rd Cover)

Printed by The Director of Printing, Government of Andhra Pradesh, Hyderabad, Printed at Navayugam Power Press for M/s The Nellore Printer's Association, Nellore.

THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker : Sri [illegible]

Deputy Speaker : Sri A. B[illegible] Reddy

Panel of Chairmen* : 1. Sri D. N[illegible] Swamy

2. Sri E. [illegible] Rao

3. Sri M. M. [illegible] Chowdary

4. Kumari K. Pra[illegible]

5. Sri Mandali Venkata Krishna Rao

6. Sri P. Ramachandra Reddy

Secretary : ... Sri [illegible] Reddy

Deputy Secretaries : ... Sri M. Viswanadham.

Sri C. Venkatesan

Assistant Secretaries : ... 1. Sri N. Pattabhi Rama Rao

2. Sri P. Satyanarayana Sastry

3. Sri P.V.K.L.N.V. Raghava Sarma

4. Sri K. V. N. Appa Rao

5. Sri V. V. Subrahmanyam

6. Sri V. V. Bhaskara Rao

Chief Reporter : ... Smt. M. V. S. Jayalakshmi.

CONTENTS — (Contd.)

PAGES

Business of the House.

Re : Admissibility of a Matter Under Rule 329 - Supreme Court Order on the Issue of Privilege. 386

Announcement

Re : Laying of Papers On the Table of the House dated 21st March, 1984. 413

0. Calling Attention Matters.

Re : Appointment of Secondary Grade Teachers in Cuddapah Zilla Parishad. 413

Re :- Construction of Cine Theatre in Grave Yard near Chilakalaguda. 416

1. Papers Laid On The Table. 417

2. Papers Placed On The Table.. 419

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Twenty Fourth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 22nd March, 1984

The House met at Half-past Eight of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS.

MR. SPEAKER: I shall now take up QUESTIONS.

* 221.

The first Question is postponed at the request of the Member.

(Q. 221 was postponed.)

* 222

The Second Question is postponed at the request of the Minister.

(Q. 222 was postponed.)

OPENING OF NEW SCHOOLS IN UDAYAGIRI AND VINJAMUR BLOCKS IN NELLORE DISTRICT.

223—

* 2580—(V)—Q.— Sri M. Venkaiah Naidu, (Udayagiri):— Will the Minister for Education be pleased to state:

a) whether rhe Government is in receipt of any representation from Sri M. Venkaiah Naidu, M. L. A. regarding opening of Eleven new Elementary Schools in Udayagiri and Vinjamoor Blocks in Nellore district in the school-less Centres; and

b) if so, the action taken by the Government?

Minister for Education, (SRI P. ANANDA GAJAPATHI RAJU):-

a) Yes, Sir.

b) The matter is under consideration of the commissioner for School Education in consultation with the District Educational

*An asterisk before the name indicates conformation by the Member

Officer, Nellore to examine whether the said school-less habitations could be included in the updated survey if they have not been identified as school-less habitations in the IV All India Educational Survey. The final report of the District Educational Officer is awaited. He was remainded telegraphically by the Government and the commissioner for School Education. Necessary further action will be taken on receipt of the report of the commissioner for School Education.

SRI M. OMKAR (Narsampet): When did the Hon'ble Minister receive the information from the Hon'ble Member and what are the guide-lines for opening new schools wherever they are not existing ?

SRI P. ANANDA GAJAPATHI RAJU: Last year, a represeutation was given by the Hon'ble Member saying that he wanted 11 villages to be considered for starting of schools. But then, it was not possible because out of 921 villages identified as school-less habitations in the State, 1500 were provided with schools. The criteria for selection is that a habitation should be 1.5 K. M. from the place where the school is functioning and the population on should be 200 persons in the habitation.

SRI M. OMKAR: Whether the Hon'ble Minister aware that the criteria or norms that were fixed by the Central Government and the manner in which the villages were identified are not proper and some mistakes were committed. In view of the representations that have been sent to revise it and to open schools wherever they are not there, whether the Government is considering those aspects ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : The Survey is done by IV All India Educational Survey. If the Hon'ble Member brings certain aspects as he said, to my notice, I will look into it. The Survey is done and that survey shows all the details and the criteria also I have mentioned earlier. If there is any mis-apprehension about the survey done, the Member is always at liberty to bring it to our notice.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరికల్) :- సంవత్సరం క్రింద మెమోరాండం ఇస్తే విద్యా శాఖ నుండి యింతవరకు నివేదిక రాకపోవడానికి కారణం ఏమిటి ? నివేదిక రావడానికే సంవత్సరం పడితే వాటిని సంక్షేమ చేయడానికి ఎంత కాలం పడుతుంది. ఎందుకు యింత ఆలస్యం జరిగింది ? ఆలస్యం చేసిన వారి మీద చర్య తీసుకుంటారా ? టెలిగ్రాం ఇచ్చామన్నారు ఇప్పుడు, ప్రశ్న వేసి ఇంతకాలం అయితే దానికి సమాధానం లేకపోతే ఎట్లా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : There need not be any mis-apprehensions by the Hon'ble Member. The survey was conducted by All India Educational Survey authorities and during the survey, these villages are not shown as school-less villages.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- పాఠశాలలు లేని ప్రదేశాలుగా చేర్చడానికి సంబంధించిన విషయాలమీద నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారితో కమీషనరు సంప్రదింపులు జరుపుతూ ఆ విషయాన్ని పరిశీలిస్తున్నారు, ఆ జిల్లా విద్యాశాఖాధికారి నివేదిక యింకా అందవలసి వుంది అని చెప్పారు. నివేదికను త్వరగా పంపించాలని టెలిగ్రాం యిచ్చామన్నారు. ఇన్ని రోజుల తరువాత యింకా యిప్పుడు టెలిగ్రాం అంటే ఎక్కడి న్యాయం ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : The Member said that 11 villages are in school-less areas. Whatever has been indicated in Surey, we are taking action in a phased manner. According to the information available, these 11 villages are not in school-less areas.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- అలాంటప్పుడు నివేదిక ఎందుకు పంపుమన్నారు ?

శ్రీ కె. ఎర్రం నాయుడు (హరిశ్చంద్రపురం) :- ఒక నెల్లూరు జిల్లాలోనే కాదు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో చాలా ప్రాథమిక పాఠశాలలు వుండేవి, అక్కడ సరిపోయినంత మందిని టీచర్సును వేయలేదు సరిగదా, స్ట్రెంథ్ లేదని బాగా రన్ అవుతున్న దాదాపు 20 పాఠశాలలను ఎత్తివేశారు. వాటికి వెంటనే నిధులు మంజూరు చేసి పునరుద్ధరించడానికి చర్య తీసుకుంటారా ?

SRI P. ANANDA GAJAPATHI RAJU : If the Hon'ble Member pass on the information to me, I will look in to it.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాత్‌నగర్) :- ఇది నెల్లూరు జిల్లాకు సంబంధించిన ఉదయగిరి, వింజమూరు బ్లాకులలో 11 పాఠశాలలకు సంబంధించిన ప్రశ్న. దానికి సమాధానంగా మంత్రిగారు నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారితో పాఠశాల విద్యాశాఖ కమీషనరు సంప్రదిస్తు ఆ విషయాన్ని పరిశీలిస్తున్నారన్నారు. ఇంతవరకు ఆ విషయం పరిశీలన జరగలేదు; అంటే సాంక్షను సంగతి దేముడికి ఎరుక. ఇంత జాప్యం ఎడ్యుకేషను డిపార్టుమెంటులో వుంటే ప్రాథమిక విద్యను గురించి ఏమి ఆలోచిస్తున్నారు. కొంత ఎసెర్టేన్ చేసుకొని మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది. అందులో వున్నదే గాకుండా.

SRI P. ANANDA GAJAPATHI RAJU : As I mentioned earlier, these 11 villages are not in school-less areas as per the survey. We will follow a criteria. If these villages come in to that criteria, they will be given. As the Hon'ble Member was telling that certain schools are removed, we will examine that matter also.

*224

MR SPEAKER : The next question is postponed at the request of the Minister. (Question No. 224 was postponed.)

MISAPPROPRIATION OF CHARITY FUND BY JOGGERY SELLING COMMISSION AGENTS AT ANAKAPALLI

225—

*2846- Q-Smt. G. Madhavi:- (Visakhapatnam-1):- Will the Minister for Agriculture And Co-operation be pleased to state:

(a) whether it is a fast that the Joggery Selling Commission Agents are not paying the Collected Vultar to Anakapalli Merchant's Association at Anakapalli, Vizag District and misappropriating the Charity Fund for their own business;

(b) if so whether the Govt. will take any action immediately on the Commission Agents who are closing their firms in order to avoid the tax; and

(c) if so the steps taken by the Government ?

ముఖ్యమంత్రిగారి తరఫున సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి కె. ప్రతిభా భారతి :-

(ఎ) అవునండీ.

(బి, సి.) పన్ను తప్పించుకోడానికై తమ వ్యాపార సంస్థలను మూసివేసుకొంటున్న కమీషన్ ఏజెంట్ల మీద ప్రభుత్వం తగు చర్య తీసుకోవడానికి వీలుగా 1966, ఆంధ్ర ప్రదేశ్ హిందూ ధర్మాదాయ, దేవాదాయ చట్టంలో నిబంధన ఏదీ లేదు. అయితే వర్తరు చెల్లించని వారి మీద సంఘం నిబంధనావళిలోని 9 వ నిబంధన క్రింద వ్యాపారుల సంఘానికి చెందిన గవర్నింగ్ బాడీ చర్య తీసుకోవడానికి అధికారం కలిగివుంది. 14-3-1984 తేదీ జరిగిన అత్యవసర సర్వసభ్య సమావేశంలో 31-12-83 తేదీనాటికి బకాయి వున్న వర్తరుకు బకాయిదార్లనుండి 20 సమాన వాయిదాలలో వసూలు చేయాలని తీర్మానించడమైంది. మొదటి వాయిదా 15-4-84 న ప్రారంభమవుతుంది. ఆ తదుపరి వాయిదాలు ప్రతినెలా మొదటి తేదీన చెల్లించవలసి వుంటుంది.

శ్రీమతి గ్రంధి మాధవి :- అధ్యక్షా, మంత్రివర్యులు మొదట దీనికి సమాధానం చెబుతూ నిధులు దుర్వినియోగం అయిన మాట వాస్తవమే అని తెలియజేసినారు. అయితే 1966 ధర్మాదాయ. దేవాదాయ చట్టం ప్రకారం కూడా యీ నిధులు దుర్వినియోగం అయితే దానిమీద చర్య తీసుకోవడానికి గవర్నమెంటుకు అధికారం లేదని చెబుతున్నారు. నేననేది యేమిటంటే యీ వర్తర్లు 4 సంవత్సరముల నుంచి అంటే 1980-81, 1981-82, 1982-83. 1983-84 నుంచి కట్టడం లేదు. ఈ విధంగా కట్టని వారి సంఖ్య మొత్తం 80 ఫరమ్స్ వున్నాయి. ఈ 80 ఫరమ్స్ కూడా యీ వర్తర్ కలక్ట్ చేస్తూ అంటే రైతు దగ్గర వర్తర్ కలక్ట్ చేస్తారు, యీ ఎక్స్పోర్టు చేసిన దాని నుంచి కమీషను ఏజంటు దానిని సేల్స్ టేక్స్ కట్టవలసిన దానికి కలక్ట్ చేస్తారు. ఇటు

సేల్స్ టేక్స్ కట్టడం లేదు, అయి వర్తర్ కట్టడం లేదు. ఏ మర్చంట్ అసోసియేషన్‌కు పే చేయడం లేదు. వారి మీద ప్రభుత్వం చర్య తీసుకోవడానికి యీ విధమైన యాక్ట్ ప్రకారం సంస్థాయి లేదని యెట్లా అంటారు? ఇది బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ క్రింద వస్తుంది. దీనిని బ్రీచ్ ఆఫ్ ట్రస్ట్ క్రింద ప్రాసిక్యూట్ చేయవలసిన అవసరం వుంది. అయితే ఇన్నాళ్లు నుంచి అక్కడ ఎమౌంట్ కలక్ట్ చేస్తూ గత ప్రభుత్వానికి కూడా కట్టకుండా, అక్కడ అసోసియేషన్‌కు కట్టకుండా వుంటే అక్కడ ఎండోమెంటు అసిస్టెంట్ కమీషనర్‌గా వున్న వారు యేమి చేస్తున్నారు? ఆయన వారితో మిలాకత్ అయినారా? మంత్రిగారు తెలియచేయవలసినదిగా కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- నేను యింతకు ముందే గౌరవ సభ్యులకు మనవి చేసినాను. ప్రభుత్వానికి చట్ట ప్రకారంగా యెటువంటి అధికారం లేదు. అయితే ఆ సంఘానికి సంబంధించిన గవర్నింగ్ బాడీ ఒకటి వుంది. ఆ బాడీ 14-3-1984 న జరిగిన సర్వసభ్య సమావేశంలో యెవరైతే బకాయి వున్నారో వారు 20 వాయిదాలలో ఆ మొత్తం పేమెంటు చేయాలని ఇనస్ట్రక్షన్స్ యివ్వడం జరిగింది. అయితే యీ సంఘం 23-1-1981 నాటికి సమర్పించిన బకాయి బిల్లు పుస్తకం ప్రకారం 84 మంది యివ్వవలసి వుంది. అందులో 24 వ్యాపార సంస్థలు రూ. 2,37,946-49 లు ఎడ్వాన్స్ చెల్లించడం జరిగింది. అయితే అక్కడ తీసుకున్న నిర్ణయం యేమిటంటే 20 ఇనస్టాల్ మెంట్స్‌లో చెల్లించాలని చెప్పడం జరిగింది.

శ్రీమతి గ్రంథి మాధవి :- ఇక్కడ ఇంతకు ముందు కూడా గత అసెంబ్లీలో చాలాసార్లు యీ విషయం గురించి ప్రస్తావనకు వచ్చింది. కొనతాల సుబ్రహ్మణ్యం అనే ఆయన యీ మొత్తం కట్టకుండా వున్నారు. బినామీ పేర్ల మీద 7, 8 ఫరమ్స్ అతనికి వున్నాయి. ఉదాహరణకు కొనతాల ఆదినారాయణ అండ్ సన్స్ 1981 కు టర్నోవరు రూ. 1,11,46.670. 1982-1983 కు రూ. 1,15.24,700. అట్లాగే 1983-84 కు టర్నోవరు రూ. 68,000,007 లు వుంది. ఈ విధంగా ఒక ఫరమ్ తీసుకుంటే రూ. 5 కోట్లు లేక 6 కోట్లు వుండే అవకాశం వుంది. దీనిమీద యీ సేల్స్ టేక్స్ కట్టకపోయినా వర్తర్ కట్టకపోయినా ఒక నెల కట్టకపోయినా కొన్ని లక్షలు ఆదాయం వస్తుంది. దీనిని కలక్ట్ చేయాలన్నప్పుడు ఏదో ఒక ఆలోచన చేసి, యీ వర్తరు కలక్ట్ చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా? ఇంకొక విషయం యేమిటంటే యీ అనకాపల్లి మర్చంట్ అసోసియేషన్‌కు వేరే బైలాస్ వున్నాయి. మరి ఆ చట్టం క్రింద అయినా గవర్నమెంటు తీసుకొని, వెంటనే స్పెషల్ ఆఫీసరును అప్పాయింట్ చేసి యీ వసూలు చేసే నిధిని అంతా ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- అధ్యక్షా, నేను యింతకు ముందే మనవి చేసినాను. గవర్నమెంటుకు అధికారం లేదని మనవిచేసినాను. అయితే ఈ సంఘానికి ఇటువంటి అధికారం ఉంది కాబట్టి ఆ సమావేశంలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది. అటువంటిది ఏదైనా వుంటే వారేదైనా తెలియజేస్తే ఆ సంఘంవారే చర్య తీసుకుంటారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:. అదికాదు. అసలు వారు ధర్మాదాయంమీద లక్షలు, లక్షలు వసూలు చేసుకొని తింటూ ఉంటే గవర్నమెంటుకు అధికారం లేదని అంటున్నారు. ఈ దుర్వినియోగం అవుతున్నప్పుడు మీరే ఒక ఎడ్మినిస్ట్రేటివ్ వాడిని లేదా ఒక స్పెషల్ ఆఫీసరును వేసి దీనిని రెగ్యులేట్ చేయడానికి వీలు ఉంది కదా లేదని చెప్పడం ఎట్లా? ఇది యేదో 20 కిస్తీలలో వసూలు వేయడానికి ఆ కమిటీ నిర్ణయం చేసిందని అంటున్నారు. 20 కిస్తుల మీద యివ్వడం యేమిటి? వారు ఇదివరకే కొన్ని సంవత్సరాలు తిని కూర్చుంటే, 20 కిస్తులు మీద యివ్వడం యేమిటి? వారి కోట్లాది రూపాయలు ఉంటే యీ విధంగా 20 కిస్తులు మీద యివ్వడం యేమిటి? ఇప్పటికయినా దీనికి ఒక స్పెషల్ ఆఫీసరునయినా లేక ఎడ్మినిస్ట్రేటివ్ వాడిని అయినా వేసి సరిగా ఎంక్వయిరీ చేయించి పూర్తిగా వసూలు చేస్తారా? అట్లాగే యిచ్చింటున్న వారిని వ్రాసి ఆ సేల్స్ టాక్స్ వ్యవహారం యేమిటో మొత్తం దీనిమీద వ్యాపారం చేస్తున్న వారిని ఎంక్వయిరీ చేసి వారి నుంచి రావలసిన సేల్స్‌టేక్స్ వసూలు చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఈ మిస్సప్రోప్రియేషను జరిగినమాట వాస్తవమే. అయితే దేవాదాయ చట్టం క్రింద ఉన్నటువంటివి యేదైతే ఉందో ఆ ప్రకారంగా అధికారాలు ప్రభుత్వానికి ఉన్నాయి. కాని యీ ధర్మాదాయ విషయంలో మాత్రం యిటువంటి అధికారాలు లేవు. అందువల్లనే యీ పాలకవర్గ సంఘానికి ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి మారుతూ ఉంటారు. దీనికి కమిటీ ఒకటి ఉంది. అందులో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గం, సంయుక్త కార్యదర్శులు వీరంతా ఉంటారు. ఏదైనా యిటువంటి మిస్సప్రోప్రియేషను జరిగితే వారొకసారి సమావేశం జరిపి దానిపైన చర్య యిప్పటికికూడా తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల) ఇదంతా చూస్తూ ఉంటే ధర్మం పేరుతో అధర్మం జరుగుతోంది. దీనిని ప్రభుత్వం అరికట్టడానికి యెటువంటి చర్య తీసుకోలేకపోతున్నది. ఇప్పుడు అనకాపల్లిలో ధర్మాదాయం అని పేరు పెట్టి వర్తకుల్ అనే పేరుతో కొన్ని కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు కనబడుతోంది. ఇది మార్కెటు యార్డ్‌లో జరుగుతున్నది. మార్కెటు యార్డ్‌లో యీ విధంగా పన్నులు ఎగవేసే ఉద్దేశ్యంతో ధర్మాదాయం అనే పేరుతో కొన్ని కోట్ల రూపాయలు వసూలు జరుగుతూ ఉంటే దీనికి ప్రభుత్వం అనుమతి ఉందా? ఒకవేళ యిస్తే యెప్పుడు యిచ్చింది? ఈ డబ్బు యెంత దుర్వినియోగం అయింది ప్రభుత్వం ముందు లెక్క ఉన్నదా? ఈ దుర్వినియోగం చేసిన వారి మీద ప్రాసిక్యూషను యెందుకు లాంచ్ చేయలేదు? ఏ చర్య తీసుకోబోతున్నారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ప్రభుత్వం అనుమతి యివ్వడం అనేది జరగలేదు. ఈ కమిటీ యేదైతే ఉందో ఆ కమిటీ చెప్పినట్లు ఆ ప్రకారంగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :- కష్టమర్స్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేసేది కూడా యిందులో ఉంది. రెండవది గవర్నమెంటుకు దీనిమీద అజమాయిషీ లేదని అనడం సరియైనది కాదు. మంత్రిగారికి మొదట చెప్పినారో కాని మార్కెటు యార్డ్‌లో యే పన్ను అయినా కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా కస్టమర్స్ మీద వేయడానికి వీలులేదు. మాధవిగారు చెప్పినట్లు వ్యాపారస్థులకు కోట్ల రూపాయలు టర్నోవర్‌లు జరుగుతున్నాయి ఇంత పెద్ద డబ్బుకు లెక్కాపత్రా లేకుండా ప్రజలపైన పన్ను విధించి వసూలు చేసే డబ్బును వ్యాపారస్తులు కొల్లగొడుతూ ఉంటే అధికారం లేదనే మాటలలో దీనిని కప్పి పుచ్చడం, సమాధానం చెప్పడం సరియైనది కాదు. వారు సరియైన అవగాహన చేసుకొని చెప్పాలి. దేవుళ్ల పేరుతో, ధర్మాదాయం పేరుతో యీ డబ్బును కొల్లగొట్టే పద్ధతి సరియైనది కాదు. ఇప్పటికయినా దీనిని ఆలోచన చేయాలి.

శ్రీమతి జె. ప్రతిభా భారతి :- ప్రభుత్వానికి స్పెషల్ ఆఫీసరును వేసే అధికారం లేదు. ఈ చట్ట ప్రకారం అధికారం లేదని నేను తెలియజేస్తున్నది యెవరో చెబితే కాదు. ఈ సంఘం జనరల్ బాడీ మీటింగు జరుగుతూ ఉంటుంది. అది జరిగినప్పుడు 20 సమాన వాయిదాలలో చెల్లించాలని కోరడం జరిగింది. కాబట్టి 20 వాయిదాలలో చెల్లించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ప్రభుత్వానికి అధికారం లేదని చెబుతున్నారు. ప్రభుత్వానికి అధికారం లేదు. కాని అక్కడున్న వారు వారి యిష్ట ప్రకారం అమ్మకానికి వచ్చిన వారి మీద బలవంతంగా వసూలు చేసే అధికారం ఉందని దీనిని రెగ్యులేట్ చేసే అధికారం ప్రభుత్వానికి లేదని చెప్పడం యెట్లా కరెక్ట్ అవుతుంది ? లక్షల రూపాయలు జనం నుంచి కలక్ట్ చేస్తున్నప్పుడు దీనిలో ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. లేకపోతే ప్రభుత్వం యిప్పటికి అయినా అటువంటి చట్టాన్ని తీసుకొని వచ్చి దీనిని రెగ్యులేట్ చేయాలి. ప్రభుత్వానికి అధికారం లేదని చెప్పితే ప్రజల నుంచి వసూలు చేసే అధికారం వారికెట్లా వచ్చింది ?

శ్రీమతి జె. ప్రతిభా భారతి :- చట్ట ప్రకారంగా అధికారం లేదు. కాని యింకొక విధంగా చట్ట సవరించవలసిన బాధ్యత ఉంది. ఈ విషయంలో పరిశీలించడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :- ఇప్పుడు మినిస్టరుగారు, 14-3-1984 న వారు సమావేశం అయి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఇక్కడ తెలపవలసిందేమిటంటే, బకాయిదార్లు 28 మంది ఉన్నారని అన్నారు. రూ 29 లక్షలు ఎడ్వాన్స్‌గా యిచ్చినారని అన్నారు. అసలు మొత్తం యీ రకంగా వసూలు చేసి వారి దగ్గర ఉంచుకొన్న డబ్బు యెంత ? చెల్లించవలసిన యిన్‌స్టాల్‌మెంట్స్ 20 అన్నారు. ఇనస్టాల్‌మెంటు అంటే అది సంవత్సరపు ఇనస్టాల్‌మెంటా ? నెలవారీ ఇనస్టాల్‌మెంటా ? అర్ధ సంవత్సరపు ఇనస్టాల్‌మెంటా ? మొత్తం యెన్ని సంవత్సరములలో యీ 20 ఇనస్టాల్‌మెంట్స్ ?

అక్కడ పత్రిక సంఘం వారు యిదివరకు ధర్మాదాయం అనే పర్యాయ నుంచి పేయిరాని చారిటబుల్ ఏండోమెంట్ క్రింద చేర్చాలని అన్నారు. అది మీరు చెరిపేస్తున్నారా. లేదా? లేకపోతే కారణం యేమిటి? అప్పుడు అర్జునరావుగారు డైరక్టరుగా ఉండగా, చంద్రమౌళిగారు కమీషనర్ ఆఫ్ ఎండోమెంటుగా ఉండగా దీనిమీద విచారించి వీరిపైన చాలా కుంభకోణం ఉందని, మిస్‌ఏప్రొప్రియేషను జరిగిందని అన్నారు. ఆ తర్వాత తీసుకున్న చర్యలు యేమిటి?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- చట్ట ప్రకారం అధికారాలు లేవు. వాళ్లు 20 సమాన వాయిదాల్లో నెలవారిగా పే చేయాలని చెప్పారని నేను అన్నపుడే నేను ద్వారా తెలియజేశాను. చట్ట పరంగా ప్రభుత్వానికి అటువంటి అధికారాలు లేవు కాబట్టి, చట్టాన్ని సవరించవలసిన అవసరముంది. ఈ విషయంలో పరిశీలన చేస్తాను.

శ్రీ ఎం ఓంకార్ :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డరు లేవదీస్తున్నాను. ఏమిటంటే. ఇది ప్రభుత్వానికి. ప్రజలకు సంబంధించిన చర్య అయినపుడు. అధికారము లేదనే మాట ప్రభుత్వము నుండి రావడానికి వీలు లేనేరేము.

మిస్టర్ స్పీకర్ :- నో పాయింట్ ఆఫ్ ఆర్డర్.

శ్రీ ఎం. ఓంకార్ :- నేను చెప్పేది వినండి. అధికారము లేదనే మాట చెప్పడంవల్ల, ద్రవ్యం దుర్వినియోగం చేసే వారి కళ్లాలను వదలి, స్వేచ్ఛగా తిరగండి అన్నట్లుగా యీ యిచ్చిన అఫిషియల్ సమాధానము వినబడుతున్నది. ఇది శాసనసభకు అగౌరవము; చట్టాలకు భిన్నమైనటువంటిదే కాకుండా, ప్రజాతంత్ర నియమాలకు, ప్రజా హక్కుల పరిరక్షణకు భంగకరమైన యిటువంటి మాట అనరాదు. చట్టరీత్యా ఏ పద్ధతిద్వారానైనా చర్య చెల్లనౌతుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- ప్రభుత్వానికి అధికారము లేదని అంటున్నారు. ప్రజా ధనము దుర్వినియోగం ... (బెల్)

మిస్టర్ స్పీకర్ :- పవర్స్ వున్నాయని మీరు అంటారా .... (బెల్)

(ఇంటరప్షన్స్)

When the Government says no powers under the Act .

(Interruptions)

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్ :- ఆ రకంగా అనడానికి వీలు లేదు.

శ్రీమతి కె. ప్రభావతమ్మ :- ప్రభుత్వానికి చట్టపరంగా ఎటువంటి అధికారాలు లేవు.

(ఇంటరప్షన్స్)

శ్రీ మొహమ్మద్ రజబ్ అలీ :- అది తప్పు. ఈ రాజ్యములో రాకులను కొట్టి గొడ్డలిపు వేసినట్లుగా .... (ఇంటరప్షన్స్) (బెల్)

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- చట్టరీత్యా చర్య తీసుకోడానికి అధికారము లేదు. చట్టాన్ని సవరించవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను. కనుక చట్టాన్ని సవరించవలసిన విషయంలో పరిశీలన చేస్తాము .... (బెల్)

మిస్టర్ స్పీకర్ :- ఏ రకంగా పవర్స్ వున్నాయో చూపించండి. పవర్స్ లేవని, చట్టాన్ని సవరించాలని వారు అంటున్నారు.

(ఇంటరప్షన్స్)

What is the scope of the question hour. You want an answer and you are entitled to elicit an answer. The Government is giving answer.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ముందు నన్ను జవాబు చెప్పనివ్వండి. తరువాత అనుమానము వస్తే అడగమనండి. (ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. ఓంకార్ :- డబ్బు తినడంలో అర్థముందా ? (ఇంటరప్షన్స్)

I am not bothered about the certificate. When these irregularies are going on how can I keep silent. It is very bad.

ఆన్సర్‌లో ప్రొప్రయిటీ గురించి డిస్కస్ చేస్తారేమిటి ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- దేవాదాయ, ధర్మాదాయ చట్టము క్రింద దేవాలయాలలో, మరియు ధర్మ సంస్థల నిర్వహణలో దుర్వినియోగము జరిగితే దాన్ని అరికట్టడానికి తగిన అధికారాలున్నాయి. అయితే ధర్మాదాయ విషయంలో అటువంటి అధికారాలు లేవు ప్రభుత్వానికి. అయితే మిస్సప్రొప్రియేషన్ విషయంలో 84 కేసులు వున్నమాట వాస్తవమే. వారికి సంఘమనే ఒక బాడీ వుంది. ఆ సంఘంలో ఎవరైతే సభ్యులుగా వున్నారో, వాళ్ల రెండు సంవత్సరాలకు ఒకసారి ఎలక్షన్ జరుపుతూ వుంటారు. ఇటువంటివి ఏమైనా జరిగితే, వాటిని కమిటీలో డిస్కస్‌చేసి, తగిన నిర్ణయం తీసుకొంటారు. ఇక్కడ సభ్యులు కోరేది ఏమిటంటే చట్టాన్ని సవరించాలని అడిగారు. ఆ విషయాన్ని పరిశీలన చేస్తాము. అంతేకాకుండా, ధర్మాదాయం నుండి చారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్‌ని మార్చవలెనని అన్నారు. ఈ విషయం కూడా పరిశీలనచేసి, తగిన నిర్ణయం తీసుకొంటానని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- చర్య తీసుకోడానికి ప్రభుత్వానికి పవర్స్ లేవని అన్నారు, అంతేకదా.

ఐ. పి. సి. ఉందికదా చర్య తీసుకొనేదానికి. మిగతా చట్టాలున్నాయి కదా. చర్య తీసుకొనేదానికి మీకు అధికారము లేదా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- అధికారము లేదని చెప్పడం జరిగింది. ఏదైనా అవకాశముంటే తప్పకుండా పరిశీలన చేస్తాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- డబ్బు తినేవారిని పట్టుకోడానికి చట్టము లేదంటారా ?

(ఇంటరప్షన్స్) .... వెల్ ...

శ్రీ ఎం. ఓంకార్ :- ఒక తీవ్రమైన విషయం సభ దృష్టికి వచ్చినప్పుడు దాని మీద క్లారిఫికేషన్ యివ్వడానికి అనుమతి యివ్వకపోతే ఎట్లా : మీరు మంచిది కాదని.... (ఇంటరప్షన్స్) . . ఎండోమెంట్ చట్టము క్రింద అధికారము లేనప్పుడు యితర చట్టాల క్రింద చర్యలు తీసుకోడానికి అధికారాలు లేవాయని తమరు ప్రశ్నించారు, మేము కూడా సరిగ్గా అదే అడిగాము. ఇతర చట్టాల క్రింద చర్య తీసుకోడానికి అధికారాలున్నాయి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :- ఏదైనా అవకాశముంటే పరిశీలన చేసి తగు నిర్ణయం తీసుకొంటాను. (ఇంటరప్షన్స్)

గౌరవసభ్యులు చెప్పినదాన్ని పరిశీలనచేసి. చట్టాన్ని సవరించడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు - 2) :- చారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్స్ చట్టము క్రింద దుర్వినియోగము జరిగితే, ఎండోమెంట్ క్రిందకి వస్తుంది. ఇది చారిటబుల్ ఇన్‌స్టిట్యూషన్ కాదు. మంత్రిణిగారు మాటి మాటికి చట్టరీత్యా, మాకు అధికారాలు లేవని అనడం బాగులేదు. ప్రభుత్వం అన్న తరువాత, యీ చట్టము క్రింద కాకపోతే, ఇతర చట్టాల క్రింద చర్య తీసుకోడానికి అవకాశముంది. మిస్సప్రోప్రియేషన్; ఫ్రాడ్, చీటింగు జరిగింది యిక్కడ. కాబట్టి దీని క్రిందనైనా చర్య తీసుకోవచ్చు. ఇంకొకటి ఏమన్నారంటే, వారికొక సంఘము వుంది. అందరు కలిసి మీటింగు వేసుకొని, యిటువంటి వాటిపైన చర్యలు తీసుకొంటారని అన్నారు. అంతవరకు ఆగవలసిన పనిలేదు. మిస్సప్రోప్రియేషన్ జరిగిందని ఒకసారి కమీషనర్ ఎంక్వయిరీ చేసి, ఫయిండింగ్స్ యిచ్చారు. అటువంటప్పుడు జనరల్ లా క్రింద వాళ్లు పోలీసుకు రిపోర్టు యిచ్చి, ఎందుకు చర్య తీసుకోలేదు ? ఇందులో ఒక స్ట్రాంగ్ పాయింట్ వుంది. మిస్సప్రోప్రియేషన్ జరిగిందని కమిషనర్ ఫయిండింగ్సు ఇచ్చిన తరువాత. వారు కమిషనర్‌ను వాయిదా కోరినపుడు, చెల్లించడానికి టైం ఇచ్చారు. కనుక వాళ్లు చెల్లించవలసిన డ్యూటీ వుంది. ఇందులో ఐ. పి. సి. సెక్షను క్రింద ఎందుకు చర్య తీసుకోలేదు ? ఇపుడైనా పోలీసుకు రిపోర్టు యిచ్చి, వెంటనే చర్య తీసుకొంటారా ? దీనిపైన ఇమీడియట్‌గా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. ఇమీడియట్‌గా పోలీను రిపోర్టు యిచ్చి మిస్ అప్రోప్రియేషన్ చేసినవారి మీద చర్యలు తీసుకుంటారా ?

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- నేను యింతకుముందు సభలో తెలియజేసాను. చట్టరీత్యా అధికారాలు లేవు అంటే ధర్మాదాయం విషయంలో అని చెప్పడం జరిగింది. అయితే ఆ కమిటీ 17-10-1983 నుంచి పదవిలో ఉందా లేదా అనేదానికి కమిటీ వర్కు చేస్తున్నది. సభ్యులందరూ పదవులలో ఉన్నారు. కాని చారిటబుల్ ఇనిస్టిట్యూషన్ చట్టాన్ని మార్చాలని అంటున్నారు కాబట్టి ఆ విషయాన్ని పరిశీలన చేస్తాము. వేరే విధంగా మిస్ అప్రాప్రియేషన్ జరిగితే అది చట్టం పరిధిలోకి రాని విధంగా ఉంటే దానిమీద యాక్షన్ తీసుకుంటాము. 9-00 a. m.

శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం :- మిస్ అప్రాప్రియేషన్ జరిగితే అని మంత్రిగారు అంటున్నారు. మిస్ అప్రాప్రియేషన్ జరుగుతున్నట్లు కమీషనర్ ఫైండింగ్సులో ఉంది.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- ఆ విషయంలో యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- మిస్ అప్రాప్రియేషన్ చేస్తున్న వారిమీద డబ్బులు వసూలు చేస్తున్న వారిమీద ఛీటింగ్ క్రింద ఎందుకు కేసు పెట్టరు.

MR SPEAKER :- You take the advice of Raghava Reddy and do it.

శ్రీమతి గ్రంధి మాధవి :- అక్కడ మర్చంట్సు ఎసోసియేషన్‌కు ఒక కమిటీ ఉంది. అక్కడ కమిటీ నడుస్తున్నపుడు యాక్షన్ తీసుకోవడానికి అధికారాలు లేవని మంత్రిగారు అంటున్నారు. కాని అక్కడ మిస్ అప్రాప్రియేషన్ జరుగుతూందని సగం మంది సభ్యులు రాజీనామా చేస్తే ఎలక్షన్స్ జరపకుండా రెండు సంవత్సరాలనుంచి మొత్తం ఫండ్సును మిస్ అప్రాప్రియేట్ చేయడం జరుగుతోంది. అంతేకాకుండా అనకాపల్లి మర్చంట్సు అసోసియేషన్ మార్కెటింగు కమిటీవారు చేబ్రోలు హనుమయ్య గారికి యీ ఫండ్సునుంచే 50 లక్షల రూపాయలు యివ్వడం జరిగింది. దానిమీద ఏమీ ఎంక్వయిరీ జరపకుండా ఉన్నారు. అందువల్ల దీనిని అప్రాప్రియేషన్ కేసు క్రింద తీసుకొని క్రిమినల్‌గా దోషులను ప్రోసిక్యూట్ చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :- అందరు సభ్యులు అడిగినదే మీరు అడుగుతున్నారు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి :- అన్ని విషయాలమీద నేను చర్య తీసుకుంటాను.

FINANCIAL AID "SILPI CLINIC"

226—

*1138—Q—Sri M. Jagannadham (Wardhannapet) :— Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that the State Government have provided financial aid and building facilities to an institution called 'Silpi Clinic'.

(b) the organisers of this institution and their qualifications; the particulars of the programmes organised by them;

(c) whether it is also a fact that monetary aid is being received by the institution every month from distinguished persons living in America; for whom the amount is intended to be spent; and

(d) whether there is audit to this institution; if so the particulars ?

వైద్య- ఆరోగ్య శాఖామంత్రి :- (శ్రీ ఎస్. రామమునిరెడ్డి)

(ఎ) అవునండీ.

(బి) హైదరాబాదులోని పాపులేషన్ కన్‌సర్న్సు అన్న కేంద్రానికి డైరెక్టరుగా ఉన్న డా॥ ప్రమీలా దేవిడ్ ఆ సంస్థ వ్యవస్థాపకురాలు. ఆమె ఎం.బి.బి.ఎస్ డక్టరు. కుటుంబ సంక్షేమ కార్యక్రమంపై ప్రయోగాత్మక ప్రాజెక్టును నెలకొల్పడమే ఆ సంస్థ కార్యక్రమం. ఆ సంస్థ కుటుంబ సంక్షేమ సర్వీసులకు సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించింది.

(సి) ఇందుకు సంబంధించిన సమాచారమేదీ ప్రభుత్వం వద్ద లభ్యంగాలేదు.

(డి) వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టరు కార్యాలయానికి చెందిన ఇంటర్నల్ ఆడిటు సిబ్బంది ఆ సంస్థ నిర్వహించిన కుటుంబ సంక్షేమ కార్యక్రమానికి సంబంధించిన అకౌంట్లను 1981, ఏప్రిల్‌లో ఆడిటు చేశారు. అద్దె, ఆస్తి పన్నులు చెల్లించనందుకుగాను ఆ సంస్థ నుండి సర్దుబాటు చేయడం ద్వారా 36 వేల 106 రూపాయల మొత్తం వసూలు చేయడం జరిగింది.

శ్రీ ఎమ్. జగన్నాథం :- అధ్యక్షా, యిపుడు యీ ఆరోగ్య సంస్థ ఉన్నదని మంత్రిగారు అంగీకరించారు. ఈ సంస్థ ఆడిటు ప్రతియేటా జరుగుతున్నదా లేదా అనే పూర్తి భోగట్టా సభకు అందించాలి. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ మిషనులు జిల్లా ఆసుపత్రులలో కూడా పూర్తిగా లేని పరిస్థితులలో యీ సంస్థకే ప్రభుత్వం ముందుగా యివ్వడానికి గల ప్రత్యేకత ఏమిటి ? ఆ మెషనరీ రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిందా ? లేక అమెరికానుంచి వచ్చే ఫండ్సుతో కొనుగోలు చేసారా అనేది తెలపాలి. ఈ సంస్థ యొక్క ఒక డాక్టరుపేరు మంత్రిగారి సమాధానంలో చెప్పారు. ఇంకొకరు ఎవరు అనేది చెప్పలేదు.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :- దీనికి మూడు సంవత్సరాల వరకూ అంటే 1981 వరకూ మాత్రమే గ్రాంటు ఇవ్వడం జరిగింది. తరువాత గ్రాంటు ఇవ్వడంలేదు. 1981 సంవత్సరం వరకూ ఆడిట్ చేసి రెంటూ అన్ని కూడా వసూలు చేసాము. లెప్రొస్కోప్ మిషనరీ కొనుగోలుకు ఫండ్స్ అమెరికానుంచి వచ్చాయో లేదో వారు గవర్నమెంటుకు తెలుపలేదు కాబట్టి ఆ ఇన్‌ఫర్మేషన్ గవర్నమెంటువద్ద లేదు.

శ్రీ వి. సమ్మయ్య (పరకాల) :- రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ కార్య క్రమాలు అమలు జరుపుతున్న ప్రభుత్వ క్లినిక్‌లు, ప్రైవేటు క్లినిక్‌లు చాలా ఉన్నాయి. వాటన్నింటికి ప్రభుత్వం ఎంత డబ్బు గ్రాంటుగా ఇచ్చారు. కేవలం యీ హాస్పటల్ గురించి ప్రభుత్వం ఎందుకు శ్రద్ధ తీసుకుంటున్నది. మిగతా హాస్పటల్స్ విషయంలో ప్రభుత్వం ఎందుకు శ్రద్ధ చూపడంలేదు.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :- ఈ ఒక్క హాస్పటల్‌కే కాకుండా రాష్ట్రంలో మిగతా హాస్పటల్స్‌కు కూడా గ్రాంటు యివ్వడం జరిగింది.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందల) :- ఈ విధమైన గ్రాంటులు ఈ ప్రయివేటు క్లినిక్స్‌కు హాస్పటల్స్‌కు యిస్తున్నపుడు ఆ డబ్బు ఎవరు యిస్తున్నట్లు ? స్టేటు గవర్నమెంటు ఫండ్స్‌నుంచి యిస్తున్నారా, సెంట్రలు గవర్నమెంటు ఫండ్స్‌నుంచి యిస్తున్నారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :- కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ కొరకు ఫండ్స్ సెంట్రలు గవర్నమెంటునుంచి వస్తున్నాయి. అందులోంచి యివ్వడం జరుగుతోంది.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- సెంట్రల్ గవర్నమెంటు ఫండ్సునుంచి కాకుండా వేరే డబ్బు యీ రాష్ట్ర ప్రభుత్వంనుంచి ఏమైనా గ్రాంటుగా ఇస్తున్నారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :- సెంట్రల్ గవర్నమెంటు గ్రాంటులు స్టేటు గవర్నమెంటుద్వారా యివ్వడం జరుగుతోంది.

CONSTRUCTION OF SUB - CENTRE AND L. H. V. QUARTERS AT MUDDANUR, CUDDAPAH DISTRICT

567—

* 10484Q.- Sarvasri Y. S. Rajasekhara Reddy, K Nagarjuna Reddy, (cumbum), P. Rajam (Narella) A. G. Krishna, (Ibrahim pat: nam) Will the Minister for Health & Medical be pleased to state-

(a) whether it is a fact that the Executive Engineer, I. P. P. - II M & H Department, Cuddapah has informed Sri G. Raghurami Reddy, Contractor through his letter R. C. No. EE / IPP / HD / 82, dated 28-2-83 stating that the construction of sub-centre and L. H. V. quarters at Muddanur under P. H. C. at Vaddirala, Cuddapah district tenders were accepted;

(b) whether it is also a fact that the same Executive Engineer refused the contractor on 25-3-1983 for entering into agreement; and

(c) if so, the reasons therefor?

శ్రీ ఎన్. రామమునిరెడ్డి :-

(ఎ) అవునండి.

(బి) అవునండీ.

(సి) ఐ. పి. పి. నిధులతో, కడప జిల్లా, ముద్దనూరులో ఉప కేంద్రభవనం, లేడీ - హెల్త్ విజిటర్ క్వార్టర్లు నిర్మించాలని మొదట్లో నిర్ణయం తీసుకోవడం జరిగింది. నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన పనులు జరుగుతుండగా ఆ గ్రామ ప్రజల నుండి అందిన విజ్ఞాపనలను పురస్కరించుకొని దశల వారీగా 30 పడకల ఆసుపత్రి నిర్మడానిని నిర్మించే ప్రతిపాదన పరిశీలనలో వున్నట్లు శాఖ తెలిపింది. అందువలన, ఈ ఆసుపత్రి గ్రామస్థుల అవసరాలన్నింటిని తీర్చగలదు, కనుక ప్రతిపాదన ఐప ఐ. పి. పి. క్రింద ఉప కేంద్రం మొదలైన వాటి అవసరం వుండక పోవచ్చునని భావించారు. ఈ కారణంగానే 25-3-83 న ఈ నిర్మాణాలకు తుది రూపం ఇవ్వలేదు. అయితే, దరిమిలా పరిస్థితిని సమీక్షించిన మీదట, తొలుత ప్రతిపాదించిన విధంగా ముద్దనూరులో ప్రాజెక్టు పని నిర్వహణను ప్రారంభించడానికి సంబంధించిన అధికారులకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించడం జరుగుతున్నది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- సభను తప్పుదోవ పట్టించడానికి ఎంత ప్రయత్నం చేయగలరో అంత ప్రయత్నము చాలా కష్టపడి మంత్రిగారు చేస్తున్నారు. ఇపుడు ముద్దనూరులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పర్మనెంట్ స్టాప్ చేసారా అంటే అసలు విషయము చెప్పకుండా వారి పార్టీకి సంబంధించిన వారికి సరిపడా వారికి స్థలాలు లేవు కాబట్టి 30 పడకలు ఆసుపత్రి అక్కడ వస్తున్నది కాబట్టి యిది మధ్యలో ఎందుకని మొదట ఆపుచేసారన్నారు. తరువాత ఆ ప్రపోజల్ మానేసి యిది పెడదాము అనుకున్నారు. వారికి కావలసినపుడు పనులు మానివేస్తున్నారు. మరల చేస్తూ ఉంటారు. నేను యిక్కడ అడిగేది ఏమిటంటే ఒరిజనల్‌గా ఎక్కడ నర్సింగ్ క్వార్టర్సు, బిల్డింగ్సు చేస్తామనుకుంటున్నారో అక్కడ టేకప్ చేస్తారా లేక మరల స్థలం మారుస్తారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :- అధ్యక్షా, యింతవరకూ ఏ విధంగా జరిగిందో ఆ విధంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అంతేకాని కావలసిన వారికి స్థలాలు యివ్వాలని మా వారికి ఎవరికో యివ్వాలనేది మా ఉద్దేశ్యం కాదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

Dr. Y. S. RAJA SEKHARA REDDY. :- I Want a specific answer from the Government to the effect that he is not going to change the place from where it was originally considered.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :- దానిగురించే నా సమాధానంలో చెప్పడం జరిగింది. అది ముద్దనూరులో ప్రోజెక్టు పనికి నిర్వహణ అధికారులకు యిదివరకు యిచ్చిన ఆర్డర్సు

పరిస్థితి సమీక్షించిన తరువాత యీ విషయం గురించి నిర్ణయించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Dr. Y. S. RAJA SEKHARA REDDY :- Why he trying to beat around the bush.

మేము అడిగినది ఏమిటంటే ఆ స్థలం మార్చడం కోసము ప్రయత్నము చేస్తున్నారా అని అడిగాము. ఆ స్థలం మార్చడం జరగదని సమాధానంలో చెప్పామని మంత్రి గారు అంటున్నారు కాని స్థలం మార్చడంలేదని మంత్రిగారు హామీ యివ్వడంలేదు. మాకు స్పెసిఫిక్‌గా రావలసింది ఏమిటంటే ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము కొరకు స్థలం నిర్ణయించింది మార్చకుండా ఉంటారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :- ఈ స్థలం విషయంలో ఎక్కడ ఆ ప్రాథమిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనేది అధికారులు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఆ స్థలం మార్చడం విషయం నేను ఏ విధంగా గౌరవ సభ్యులకు తెలియజేయాలో అర్థం కావడంలేదు.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- ఆ స్థలల నిర్ణయం అంతకుముందు అధికారులు నిర్ణయించారా లేదా ? ఆ నిర్ణయించిన స్థలాన్ని యిపుడు మార్చడానికి మరల ఏమైనా నిర్ణయం తీసుకుంటున్నారా అని స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను.

I am asking a specific question. You must come to our rescue Mr. Speaker Sir.

మంత్రిగారు స్పెసిఫిక్‌గా నాకు సమాధానం చెప్పకపోతే కనీసం స్పీకరుగారైనా డైరక్టు చేసి సమాధానం చెప్పించకపోతే ఎట్లాగు ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :- అధికారులు ఏ స్థలం నిర్ణయిస్తే ఆ స్థలం తీసుకుంటాము.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, దిసీజ్ టూ మచ్ ....

మిస్టర్ స్పీకర్ :- ఆఫీసర్ ఏ నిర్ణయం చేస్తే అదే అంటున్నారు కదా?

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- ఆఫీసర్ చేసిన నిర్ణయాన్ని ఎందుకు మార్చవలసి వచ్చింది ? ఆఫీసర్ తప్పంటే డీటెయిల్స్ తెలుసుకోడానికి హౌస్ కమిటీ వేయడానికి మంత్రి గారు సిద్ధంగా ఉన్నారా? మారుస్తున్నట్లుగా మాకు డెఫినిట్ ఇన్‌ఫర్మేషన్ ఉంది.

శ్రీ ఎస్. రామముని రెడ్డి :- అధ్యక్షా, స్థలం మారుస్తామని నేను ఇంత వరకూ చెప్పలేదు. గౌరవ సభ్యులు ఎందుకు ఆ విధంగా అర్థం చేసుకున్నారో ?

శ్రీ వి. శివారెడ్డి (జమ్మలమడుగు) :- అధ్యక్షా, కంట్రాక్టరయిన రఘురామ రెడ్డికి, ప్రస్తుతం ఐ.సి.సి. 2 డివిజనులో పనిచేస్తున్న ఎస్. ఇ. చెన్నారెడ్డికి బంధుత్వం

ఉన్నమాట వాస్తవమా ? రఘురామరెడ్డి గారిని సస్పెండ్ చేయడానికి ఎస్. ఇ. క్రింద ఉన్న అధికారులను వత్తిడిచేసి ఆయనను సస్పెండ్ చేసిన మాట వాస్తవమా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :- బంధుత్వం విషయం రికార్డులో ఉండదు.

శ్రీ పి. శివారెడ్డి :- ఇది అసందర్భం అయినా, ఈ విషయమై నెల్లయి మంత్రి గారు ఇస్తారని తెలిసినా కూడా, చెప్పేదేమంటే వారి ప్రభుత్వంలో వారికి కావలసిన వారికి ఇవ్వాలని అనుకున్నారు. మద్దసూరు తాలూకాలో రామాస్వాటు, ఆర్. డి. వో. జాయింట్ కలెక్టరు, రెవెన్యూ కమీషనరు అంతా రికమెండ్ చేసి, గవర్నమెంటు రాయడు ఆఫీసు సైటుకూడా మార్పించిన ఉదంతాలెన్నో ఉన్నాయి.

శ్రీ కె నాగార్జునరెడ్డి :- అప్పుడే, మంత్రిగారు స్థలం మార్పు చేస్తామని అనలేదని అన్నారు స్పెసిఫిక్‌గా ఒక వేళ ఈ హాస్పిటల్ సెంటర్ గ్రామంలో కట్టేటట్లయితే మద్దసూరు తాలూకాలో కట్టేటట్లయితే అక్కడే ఉంటారా లేక స్థలం మారుస్తారా అనేదానికి మంత్రిగారు జవాబు చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :- ఆఫీసరు నిర్ణయం ప్రకారం చేయడం జరుగుతుందని అన్నారు కదా ?

శ్రీ కె. నాగార్జునరెడ్డి :- తప్పుడు టెండర్లు పిలిచినందుకు, కంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టినందుకు. వాళ్ళచేత డిపాజిట్లు కట్టించుకున్నందుకు, ఆ అధికారిమీద చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :- అక్రమంగా ఏదైనా జరిగితే విచారణ చేయించి, అధికారి మీద చర్య తీసుకుంటాము.

ALLOTMENT OF WORK BY THE CHAIRMAN NELLORE MUNICIPALITY ON NOMINATION BASIS

228 —

* 2606 — (R) Q. — Sri A. Ramnarayan Reddy (Nellore), Kum. Katragadda Prasuna (Sanathnagar), Sarvasri Daggubati Chowdari (Parchur), P. V. Krishna Rao (Koneru), S. Jaipal Reddy (Kalvakurti), Indrasena Reddy (Malakpet), A Narendra (Hymat nagar), M. Venkaiah Naidu : Will the Minister for Law & Municipalities be pleased to state ;

(a) whether it is a fact that the Chairman, Nellore Municipality has given works to the tune of Rs. 3.50,000 on nomination basis ;

(b) whether it is also a fact that Municipality has appointed a Municipal House Committee, to enquire into works ;

(c) if so, whether the report will be placed on the Table of the House ; and

(d) the action taken by the Government ?

మునిసిపల్ శాఖమంత్రి శ్రీ వై. రామకృష్ణుడు

(ఎ) అవునండీ.

(బి) అవునండీ.

(సి) లేదండీ.

ఆ విషయం ప్రస్తుతం పరిశీలనలో ఉంది.

(డి) మునిసిపలు కౌన్సిలు తీర్మానం ప్రకారం, 1-9-1981 నుండి 30-3-1983 వరకు నెల్లూరు మున్సిపాలిటీలో జరిగిన అన్ని పనులను తనిఖీచేసి, టెస్టుచెక్ చేయవలసిందిగా గుంటూరులోని ప్రజారోగ్య సూపరింటెండింగు ఇంజనీరును ఆదేశించడం జరిగింది. ఆయన నుండి నివేదిక అందిన వెంటనే, దానిని పరిశీలించిన మీదట తుది నిర్ణయం తీసికోవడం జరుగుతుంది.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :- అధ్యక్షా, మునిసిపాలిటీలో దుర్వినియోగం జరిగిందా అంటే మంత్రిగారు అవునన్నారు. 1981 నుంచి 82 వరకూ రు. 18 లక్షలు, 1982 నుంచి 83 మార్చి వరకూ రు. 31 లక్షలు, 1983 నుంచి ఇప్పటి వరకూ దాదాపు రు. 20 లక్షలు మొత్తం రు. 80 లక్షలు నామినేషన్ వర్క్ ఇచ్చి దానిలో ఎంతో ధనం దుర్వినియోగం అయిందని ప్రభుత్వానికి నివేదికలు ఏమైనా అందాయా ? బహుశ మంత్రి గారికి ఇంకా చేరి ఉండక పోవచ్చును. జిల్లా కలెక్టరు నుంచి, మునిసిపల్ శాఖ సి. ఇ. నుంచి ఇటువంటి ఎంక్వయిరీ రిపోర్టులు వాస్తవమేనని వచ్చాయి. వాటి మీద మంత్రిగారు ఏ చర్య తీసుకుంటారు ? మొదటినుంచి ఆ మునిసిపల్ కౌన్సిల్‌లో నామినేషన్ వర్క్సుమీద కౌన్సిల్‌లో సబ్ కమిటీ వేయడం దానిలో ఇద్దరు తెలుగుదేశం సభ్యులు, ఒక సి. పి. ఎం; సి. పి. ఐ; కాంగ్రెసు ఐ సభ్యులుండి, ఈ పనుల మీద ఎంక్వయిరీ చేసి రిపోర్టు ఇవ్వడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వమేమి చర్య తీసుకుంటుంది ?

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, నేను చదివిన ఆన్సర్‌లోనే ఉంది. ఈ నామినేషన్ బేసిస్ మీద చైర్మన్ ఎక్కువగా వర్క్సు ఇచ్చారని కౌన్సిల్ సబ్ కమిటీ వేశాము. దాని ఎంక్వయిరీ తరువాత రిపోర్టు కౌన్సిల్‌లోపెట్టి, వారు మళ్లీ రెసొల్యూషన్ పాస్ చేసి, టెక్నికల్ వర్క్సు కనుక టెక్నికల్ మాన్‌కు రెఫర్ చేయాలని ఎస్. ఇ. పబ్లిక్ హెల్త్‌కు రెఫర్ చేయడం జరిగింది. ప్రతి పని గురించి డీటేయిల్డ్ ఎంక్వయిరీ చేయవలసి ఉంది. రిపోర్టు రావాలి. ప్రభుత్వం తరఫున కలెక్టరును కూడా ఎంక్వయిరీకి పంపాము. సి. ఇ. పబ్లిక్ హెల్త్ ఎంక్వయిరీకి వెళ్ళారు. ఆ రిపోర్టులన్ని వచ్చిన తరువాత చూసి, ఫ్రాడ్ ఉంటే తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె, విద్యాధరరావు (చింతలపూడి) :- కలెక్టరునుంచి సి. ఇ, నుంచి రిపోర్టులు ఎప్పుడు ఇచ్చారు ? త్వరలో పరిశీలించి చర్య తీసుకుంటారా ? దుర్వినియోగం

జరిగిందన్నారు. దాదాపు రు. 80 లక్షల పనికి నామినేషన్ మీద టెండర్లు పిలవడం జరిగిందని తెలుస్తున్నది. రు. 5,000 కంటే ఎక్కువ నామినేషన్ మీద ఇవ్వడానికి వీలులేదు. అటువంటప్పుడు సుమారు రు. 80 లక్షలు మానిప్యులేట్ చేసి యివ్వడం జరిగిందనే విషయం మంత్రిగారు కూడా అంగీకరించారు. కనుక ఈ విషయం యదార్థమయితే, కౌన్సిల్ డిసాల్వ్ చేస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు - అధ్యక్షా, సెక్షను 62 ప్రకారంగా ఫ్రాడ్ జరిగితే, ఆ సెక్షనుకు సంబంధించినంత వరకూ కౌన్సిల్ డిసాల్వ్ చేయడానికి ఏ విధంగా ప్రొవిజన్ ఉందో చూసి, వ్యతిరేకంగా ఏమైనా జరిగి ఉంటే తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ కె. విద్యాధరరావు - అధ్యక్షా, సి. ఐ రిపోర్టు మీద

శ్రీ వై. రామకృష్ణుడు - రిపోర్టు వచ్చిన తరువాత పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ కె. రాజిరెడ్డి (హుజూరాబాదు) :- అధ్యక్షా, నెల్లూరు పురపాలక సంఘంలో 1982 సంవత్సరం ఎన్నికలకు ముందు ఇచ్చిన పనులు ఎక్స్ ఎం. ఎల్. ఎ సుబ్బారెడ్డి గారికి సంబంధించిన వారివా? తీసుకున్న పనులు సక్రమంగా జరగలేదని సబ్ కమిటీ వేయగా, సబ్ కమిటీ రిపోర్టు మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? కలెక్టరుగారు రిపోర్టు ఇచ్చినట్లు సి. ఇ. కి పంపినట్లు చెప్పారు. ప్రభుత్వం ఏ చర్య తీసుకుంటోంది ఆలస్యానికి కారణమేమిటి? సబ్ కమిటీ రిపోర్టు ఇచ్చినా, కలెక్టరు రిపోర్టు ఇచ్చినా ఎందుకు చర్య తీసుకోలేదు? ఇప్పుడైనా ఆ కౌన్సిల్ రద్దు చేస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, యీ ప్రశ్నకు ముందే సమాధానం చెప్పాను. ఎంక్వయిరీ పూర్తి కాలేదు. జరుగుతోంది. రిపోర్టు రాగానే చర్య తీసుకుంటాము.

డా. వై. ఎస్. రాజశేఖర రెడ్డి :- అధ్యక్షా, ఒక ఎస్. టి. కి చెందిన మునిసిపల్ ఛైర్మన్‌ను తీసివేయడానికి ప్రభుత్వం కొంత కేసు తయారు చేసుకుంటోంది. బాగానే వుంది. ఇచ్చిన నామినేషన్ వర్క్సును ఛైర్మను తనంత తానే కావలసిన వారికి యిచ్చారా లేకపోతే కౌన్సిలర్స్ వారి వారి కౌన్సిల్ ఏరియాలలో వాళ్లకు కానీ, వారు నామినేట్ చేసిన అందరికీ అంటే తెలుగుదేశం, సి. పి. ఐ., సి. పి. ఎం., కాంగ్రెసు అన్ని పార్టీలకు చెందిన వారి వారి కౌన్సిల్ ఏరియాలలో అందరకూ యిచ్చారా? యూనిఫార్మిటీ మెయిన్‌టెయిన్ చేయబడిందా లేక ఏమైనా డిస్క్రిమినేషన్ చూపారా?

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి :- అధ్యక్షా, రిపోర్టులో కాంగ్రెసు పార్టీ సభ్యులు కూడా సంతకం పెట్టారు. మునిసిపల్ కౌన్సిల్ లెటర్ లేకుండా, ఛైర్మన్ వర్క్స్ యిచ్చారని వుంది. రిపోర్టును వారు చూస్తానంటే, తమ ద్వారా పంపడానికి అభ్యంతరం లేదు.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, వర్క్సు నామినేషన్ మీద ఛైర్మన్ యిచ్చారా వారికి సంబంధించిన వారికి అనేది ఎంక్వయిరీ మీద గానీ తెలియదు. డీటెయిల్డ్ రిపోర్టు యివ్వడానికి గాను, ఎంక్వయిరీకి ఎస్. ఇ. వెళ్లారు. సి. ఇ. పబ్లిక్ హెల్త్ కూడా వెళ్ళారు. ఎస్. టి. కి చెందిన ఛైర్మన్ అయినా, ఏ కాస్ట్ వ్యక్తి అయినా రూల్సు ప్రకారంగా ఆక్ట్ చేయకపోతే చర్య తీసుకోవడం జరుగుతుంది. ఎస్. టి. రిజర్వ్డ్ సీట్ అయితే తిరిగి మరొక ఎస్.టి. కే దానిని ఇవ్వవలసి ఉంటుంది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- స్పెసిఫిక్‌గా అందరు కౌన్సిలర్స్ వాళ్ల వాళ్లు చెప్పిన వారికి యిచ్చినారా, లేక తమంతట తాము డిస్క్రిమినేషన్ చేసి యిచ్చినారా?

శ్రీ వై. రామకృష్ణుడు :- ఇది ఎంక్వయిరీలో తేలవలసిందిగానీ ఇప్పుడు చెప్పేదికాదు.

శ్రీ బి. సమ్మయ్య :- ఒక పత్రిక్క కలెక్టరు. ఇంకో ప్రక్క సూపరింటెండెంట్ ఇంజనీరుతోటి రకరకాలుగా ఎంక్వయిరీ చేయించారు. కాబట్టి ఈ ఎంక్వయిరీ రిపోర్టు ఎప్పటిలోగా తెప్పింగలుగుతారు? ఎందుకంటే 80 లక్షల రూపాయల విషయం కాబట్టి, దీనిని టైం బౌండు ప్రోగ్రామ్‌గా జాప్యం చేయకుండా ఎంత కాలంలో రిపోర్టు తెప్పించి యాక్షన్ తీసుకుంటారు?

శ్రీ వై. రామకృష్ణుడు :- జాప్యం చేయకుండా సాధ్యమయినంత త్వరలో రిపోర్టు తెప్పించి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. వి. రమణారెడ్డి (ప్రొద్దుటూరు) :- నామినేషన్ వర్కు పిలిచి, ఛైర్మన్ ఒక్కరే తింటే నేరము, కౌన్సిలర్లు అందరు పంచుకుంటే నేరం కాదనే మీ అభిప్రాయమై వుందా? మంత్రిగారిని వివరించమని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- ఛైర్మన్ చేసిన వర్క్సు కౌన్సిల్ రాటిఫై చేసినట్లయితే అప్పుడు కౌన్సిల్ కూడా వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :- కమిటీ రిపోర్టులో ఒకలైన్ చదివి వినిపిస్తాను ముఖ్యంగా సుమారు 500 మంది కంట్రాక్టర్లలో కేవలం 30 మంది పనులు తీసుకోగలుగుతున్నారు. నామినేషన్ పద్ధతి మీద ఇచ్చే పనులు కానీ, కాంట్రాక్ట్ కమిటీ వారు యిచ్చే పనులు కానీ వారికే దక్కుతున్నాయి. ముఖ్యంగా పదిమందికే ఎక్కువ పనులు యివ్వడం జరిగిందని కమిటీ రిపోర్ట్ అధ్యక్షా, ఈ కమిటీ రిపోర్ట్‌లో అన్ని పార్టీల వారు సంతకాలు పెట్టినారు.

మిష్టర్ స్పీకర్ :- పెండింగ్ ఎంక్వయిరీ.

FILLING UP OF THE POSTS OF LAW OFFICERS WITH B. C. CANDIDATES

299—

* 2586-(G)- -Q- Sri A. Janardhan Rao (Tekkali) :- Will the Minister for Law and Municipalities be pleased to state :

(a) whether it is a fact that only 29 posts of Law Officers out of a total number of 273 posts in the state have been filled up with Backward Class Candiates when 25% of the posts are reserved for them ;

(b) the reason why the Government has not taken action to fill up the remaining 40 posts with B. Cs. in view of the press statements made by the Hon. Chief Minister regarding the Government's policy in appointing Law Officers ;

(c) whether the rule of reservation has been followed in the case of Scheduled Castes; if so, how many of them were appointed ; and

(d) whether the rule of reservation has been followed in the case of Scheduled Tribes also; if so, how many have been appointed ?

న్యాయ శాఖా మంత్రి (శ్రీ వై. రామకృష్ణుడు) :-

(ఎ) వాస్తవమేనండి- లా ఆఫీసర్లు. అనగా, ప్రభుత్వ న్యాయ వాదులు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మరియు ప్రభుత్వ సహాయ న్యాయవాదులు అంశకాలిక (పార్టు టైం) ఉద్యోగులు. ఈ ప్రశ్న వేయబడి, దీనికి మొదట సమాధానం చెప్పవలసియుండి నప్పుడు, ఆంధ్రప్రదేశ్ లా ఆఫీసర్ల (ఆర్. సి. ఆర్.) నియమావళి, 1967 లో వెనుక బడిన తరగతుల వారికి ఇరవై అయిదు శాతం పదవులు రిజర్వు చేయాలన్న నిబంధన లేకుండెను. సర్క్యులర్లను మరియు కార్య నిర్వాహణ ఆదేశాలను బట్టి షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన అడ్వకేట్ల క్లైయి ములకు ప్రాధాన్యతనిస్తూ అప్పుడు అమలులో ఉండిన నియమావళి ననుసరించి నియామకాలు చేయబడుతుండేవి.

(బి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరియు సబార్డినేట్ సర్వీసు నియమావళిలోని 22 నియమం మాదిరిగానే, లా ఆఫీసర్ల పదవుల్లో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్ చేయాలని ఇటీవల మంత్రిమండలి నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ లా ఆఫీసర్ల (ఆర్. సి. ఆర్) నియమావళి, 1967 ను 25-1-1984 తేదీగల న్యాయ శాఖ జీ. వో. ఎం. ఎస్. నెం. 14 ద్వారా తగిన విధంగా సవరించడం జరిగింది. సవరించిన నియమావళిలో షెడ్యూలు. తెగలు. వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషను కొరకు నిబంధన చేయబడింది.

ఈ నియమాన్ని అమలుపరచడంలో హైకోర్టు క్రింద జిల్లా మరియు నగర న్యాయస్థానాలన్నింటిని ఒక నియామక యూనిట్‌గాను హైకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ట్రిబ్యునల్‌ను మరొక నియామక యూనిట్‌గాను పరిగణించడం జరుగుతుంది. 25-1-1984 నుంచి, వివిధ న్యాయస్థానాల్లోని వివిధ పదవులకు అర్హులైన అభ్యర్థులు ఉన్నంతవరకు, రిజర్వేషన్ సూత్రాన్ని పాటిస్తూనే నియామకాలు చేయబడుతున్నాయి.

(సి) ఈ ప్రశ్న వేసినప్పుడు ఆంధ్రప్రదేశ్ లా ఆఫీసర్ల నియమావళిలో షెడ్యూలు కులాల అడ్వకేట్లకు రిజర్వేషన్ చేసే నిబంధన ఏదీ లేదు. అయినప్పటికీ, 1982వ సంవత్సరంలో జారీ చేసిన ఒక సర్క్యులర్‌లోని ఆదేశాల ప్రకారం, ఆయా వర్గాలలో అర్హులైన అభ్యర్థులు ఉన్నట్లయితే, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల అడ్వకేట్లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుండేది.

(డి) ఈ ప్రశ్నవేసిన తేదీనాటికి ఆంధ్రప్రదేశ్ లా ఆఫీసర్ల (ఆర్. సి. ఆర్.) నియమావళిలో షెడ్యూలు తెగల అడ్వకేట్లకు రిజర్వేషన్ చేయాలన్న నిబంధన ఏమీ లేదు. అయితే ఇటీవల 25-1-1984 తేదీ గల న్యాయశాఖ జి. ఓ. ఎం. ఎస్. నెం. 14 ద్వారా నియమావళిని సవరించడం జరిగింది. ప్రస్తుతం షెడ్యూలు తెగల అడ్వకేట్లకు, పదవుల్లో 4 శాతం రిజర్వేషన్ ఉంది. మన రాష్ట్రంలో, లా ఆఫీసర్లుగా నియామకానికి అర్హులైన షెడ్యూలు తెగల అడ్వకేట్లు ఎవరూ లేరు. కనుక, ఆ పదవుల్లో షెడ్యూలు తెగలకు చెందిన అడ్వకేటును ఎవరిని నియమించడం జరుగలేదు.

శ్రీ ఎ. జనార్ధనరావు :- లా ఆఫీసర్ల నియామకంలో జిల్లా స్పెషల్ జడ్జి కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సివిల్ కోర్టులలో గవర్నమెంటు ప్లీడర్స్, మునిసిఫ్ కోర్టులలో అసిస్టెంట్ గవర్నమెంటు ప్లీడర్స్ విషయంలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఏ విధంగా పాటిస్తున్నారు. మొత్తం 273 పోస్టులలో 29 పోస్టులు మాత్రమే వెనుకబడిన జాతులకు నియామకమైనట్లు మన ప్రియతమ గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వార్తాపత్రికలో చూసాము. మొత్తం 69 పోస్టులు రూలు ప్రకారం వెనుకబడిన జాతులకు రావాలి. 25 శాతం పోస్టులు వుండాలి. 69 లో 29 పోగా యింకా 40 పోస్టులలో వారు పి. పి. లు, జి. పి. ల నియామకంనకు రావలసి వున్నది. శ్రీకాకుళం జిల్లాలో మొత్తం జనాభాలో 90. 95 శాతం హరిజన, గిరిజనులు కాగా, యీ జాతులకు గవర్నమెంటు ఏ విధమైన సహాయం చేయలేదు. రూల్ ఆఫ్ రిజర్వేషను పాటించలేదు. ఇప్పుడు మన తెలుగుదేశ ప్రభుత్వం వీరిని ఆదుకోలేదు. సరైన న్యాయం చేకూర్చుటకు ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడు :- 25-1-1984 వరకు ఈ రూల్ ఆఫ్ రిజర్వేషన్ స్ట్రిక్ట్‌గా పాటించలేదు. జి. ఓ. ఇష్యూ అయిన తరువాత 25-1-1984 నుండి ఈ రిజర్వేషన్లను స్ట్రిక్ట్‌గా ఫాలో అవడం జరిగింది. ఇంతకు ముందు ఒక ప్రిఫరెన్సు

మాత్రమే ఇస్తూవుండేవారు. ఎక్కడయితే అవేలబుల్‌గా క్యాండిడేట్స్ వున్నారో అక్కడ బి. సి. లకు గానీ, ఎస్. సి. లకు గానీ ఇస్తూ వుండేవారు, ఎస్ సి. మాత్రం ఎక్కడా మన స్టేట్‌లో దీని క్రింద రావడం లేదు. కానీపోతే జి. ఓ. ఇష్యూ అయిన తరువాత ఇద్దరు బి. సి. క్యాండిడేట్స్‌ను, ఏడుగురు బి. సి. ప్లీడర్స్‌ను అదే విధంగా ఒక ఎస్. సి. ని అపాయింట్ చేయడం జరిగింది. స్ట్రిక్ట్‌గా జి. ఓ. ఫాలో అవుతూ రిజర్వేషన్స్ పాటించడం కూడా జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన రావు :- అధ్యక్షా, 273 పోస్టులలో 29 మాత్రమే నియామకం జరిగిందన్న విషయం వాస్తవమేనా?

శ్రీ వై. రామకృష్ణుడు :- 25-1-1984 జి. ఓ. ముందు 29 పోస్టులకు నియామకం జరిగింది. తరువాత ఈ రిజర్వేషన్సు స్ట్రిక్ట్‌గా ఫాలో అవుతూ, ఏ రేషియో మీద ఎవరెవరికి ఇవ్వాలని చూస్తున్నాము, ఇది రెండు యూనిట్లుగా వుంటుంది. స్టేట్ అంతా ఒక యూనిట్‌గాను, హైకోర్టు అంతా ఒక యూనిట్‌గాను వుంటుంది. రోస్టర్ సైకిల్ మెయిన్‌టెనెయిన్ చేసి జి. ఓ. ప్రకారంగా ఈ రిజర్వేషన్స్ ఫాలో అవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె. భాస్కరరావు (ఆచంట) :- ఈ 'డి' ప్రశ్నలో క్లియర్‌గా ఎంత మంది షెడ్యూల్ కాస్ట్ వాళ్లను నియమించారని అడిగారు. దానికి మంత్రిగారు సరిగ్గా సమాధానం చెప్పలేదు. తరువాత ఎస్. సి. ఎంప్లాయిస్ విషయం వచ్చేటప్పటికి వారికి అర్హతలు లేవని చెప్పారు. ఎస్. టి. వచ్చేటప్పటికి క్యాండిడేట్స్ ఎవరు లేరు కాబట్టి అపాయింట్ చేయలేదన్నారు. ఇక్కడ చాలా మంది ఎస్. సి. క్యాండిడేట్స్ వున్నప్పటికి వాళ్లను అపాయింట్ చేసుకునే దానికి కావలసిన అర్హతలు ఏమిటనేది మంత్రిగారు వివరించాలి? ఎంతమంది ఆఫీసర్లను నియమించారనేది కూడా స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఈ రిజర్వేషన్సు రాక ముందు ముగ్గురు ఎస్. సి. వాళ్లను నియమించడం జరిగింది. రిజర్వేషన్లు వచ్చిన తరువాత ఒక ఎస్. సి. అభ్యర్థిని నియమించడం జరిగింది. దీనికి ఎ. పి. పి. లుగా, డి. పి. లుగా, పి. పి. లుగా అపాయింట్ చేయడానికి, అడిషనల్ పి. పి. లుగా, జి. పి. లుగా అపాయింట్ చేయడానికి 10 సంవత్సరములు బార్‌లో ఎక్స్‌పీరియన్స్ వుండాలి. అదే విధంగా ఎ. పి. పి. లుగా, జూనియర్ ప్లీడర్స్‌గా అపాయింట్ చేయడానికి 5 సంవత్సరాల ఎక్స్‌పీరియన్స్ బార్‌లో వుండాలి. దీని లిమిట్స్‌లో వచ్చేవాళ్ల ఎక్స్‌పీరియన్స్ చాలా తక్కువ. ఇప్పుడిప్పుడే రావడం జరుగుతుంది. వాళ్లకు ఎక్స్‌పీరియన్స్, అర్హతలు వుంటే తప్పకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించి వాళ్ళకు సరైన న్యాయం చేకూరుస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. భాస్కరరావు:- మేము కాండిడేట్స్‌ని తీసుకువస్తే అప్పాయింట్ చేస్తారా?

శ్రీ వై. రామకృష్ణుడు :- ప్రతి కోర్టుకు పేనల్‌గురించి వ్రాసేటపుడు ఎస్. సి. ఎస్. టి. బి. సి. వారిని పంపించాలని కోరడం జరుగుతుంది. కలెక్టరు ఇన్ కన్సల్టేషన్ విత్ డిస్ట్రిక్ట్ జడ్జి పంపిస్తారు. ఆ కాండిడేట్స్ లేకపోతే దానిని రిటరన్ చేసి మరల పంపించాలని అడగడం జరుగుతుంది. లేకపోతే లేరని చెప్పడం జరుగుతుంది. కాండిడేట్స్ వచ్చినప్పుడు రిజర్వేషన్ ప్రిన్సిపుల్ ప్రకారం యివ్వడం జరుగుతుంది. శ్రీకాకుళం రాజమండ్రిలో గాని యిచ్చారా లేదా అనేది ఇన్ఫర్మేషన్ లేదు. మొత్తం 43 పెర్సెంటు రిజర్వేషన్ పాటిస్తాము.

(a) the number of the Judges that retired in the State conseqent on the reduction of the age of retirement to 55 years.

(b) the number of the Sub-Magistrate Courts in Kurnool district and whether Munsif Magistrates are posted in all the Courts ; and

(c) if not, when the vacancies will be filled up ?

A.—(a) Twenty-four District Judges, 8 Subordinate Judges and 23 District Munsifs retired from service as on 28th February, 1983 afternoon consequent upon the reduction of the age of retirement to 55 years.

(b) There are 17 District Munsif Magistrates Courts in Kurnool district. There are Presiding Officers in all the Courts except in the following three Courts :

(1) Additional District Munsif Court, Nandyal.

(2) Additional District Munsif Court, Adoni.

(3) Additional District Munsif Court, Nandikotkur.

(c) one hundred and twenty-one District Munsifs' vacancies (up to the end of 1983) have been notified to the A. P. Public Service Commission with a request to make recruitment following only oral test, by dispensing with the written test in view of the urgency. The Public Service Commission has already notified the vacancies and the process of recruitment is going. As soon as the selection by the public Service Commission is over, the vacancies will be filled up.

ESTABLISHING A MUNSIF MAGISTRATE COURT AT KODAD

200—

3620 Q.—Sri V. Laxminarayana Rao : Will the Minister for Law and Municipalities be pleased to state;

(a) whether there is a Munsif Magistrate Court in Kodad taluk and if so, where is it located ;

(b) whether there is a proposal to construct a building for that court at Kodad Town at least now;

(c) if so, when it will be taken up; and

(d) if not, the reasons therefor?

A.—(a) No. Sir.

(b) and (c) Does not arise.

(d) Kodad is one of the upgraded taluks in Nalgonda district after 1st December. 1979. A proposal for establishment of a Munsif Magistrate Court there, is under consideration of the High Court along with the general proposal for creation of a Munsif Magistrate Court in each revenue taluk in the State. In view of the huge financial commitment, the establishment of Munsif Magistrate Courts in each revenue taluk will be taken up in a phased programme.

BUSINESS OF THE HOUSE

శ్రీ మొహమ్మద్ రజబ్ ఆలీ :- ఉరుదు అకాడమి రిపోర్టును ప్రభుత్వానికి సబ్ మిట్ చేసి చాలా కాలం అయింది. దానిని హౌస్‌లో పెట్టాలని కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ :- నేను సంబంధించిన మంత్రిగారికి చెబుతాను.

శ్రీ మొహమ్మద్ రజబ్ ఆలీ :- రెండవది వైట్ పేపరు మండలాలు గురించి పెడతామని అన్నారు. ఇప్పుడిచ్చిన వైట్ పేపరులో మనం ఆ రోజు అనుకున్న స్పిరిట్ వేరు, ఇందులో యిచ్చిన ఇనఫర్మేషన్ వేరు. మనం యింకనూ చాలా మైలు రాళ్ళు దాటవలసి వుంది. ఈ విధంగా ఇన్‌ఫర్మేషన్ ఇస్తే మేము డిస్కస్ చేసేది వుండదు. 'వైట్ పేపర్' అని బోల్డుగా బ్లాక్ లెటర్స్‌లో మాత్రం వ్రాశారు. కాని ఏమి ప్రయోజనం ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మండళ్ల మీద వాగ్దానాలు చేశారు. అవి పూర్తిగా ప్రకటించే ముందు, శాసన సభ్యులతో సంప్రదిస్తామని అన్నారు. బిల్లు చర్చిస్తున్న సందర్భములో వైట్ పేపరు పెట్టినపుడు అపుడు చర్చించవచ్చని అన్నారు. అయితే ఇందులో వివరాలు చూస్తే ....

శ్రీ పి. మహేంద్రనాధ్ :- ఈ రోజు వైట్ పేపర్ టేబుల్ మీద పెట్టాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇందులో గైడ్ లైన్స్ ఏమీ లేవు.

శ్రీ ఎ. మదన్‌మోహన్ (సిద్దిపేట) :- ఒక రోజు దీనిమీద డిస్కషన్ పెట్టించండి.

మిష్టర్ స్పీకర్ :- బి. ఎ. సి. లో డిసైడ్ చేద్దాము.

శ్రీ మొహమ్మద్ రజబ్ అలి :- నిన్నన్న చెప్పిందే వేదం అంటే ఎట్లా? ఆవాళ వాళ్ళు చెప్పిన స్పిరిట్ ఇందులో ఏముంది అధ్యక్షా? ఇది డిస్కషన్ ఏమి జరుగుతుంది. వారిచ్చిన ఛార్జిషీట్లో మేము రెయిజ్ చేసిన విషయాలు గురించి ఏమీ లేవు.

SRI A. MADAN MOHAN :- Sir, There are several issues which we have actually given notice and they are not coming inspite of the fact that the Speaker has already ordered. That is what the hon'ble Speaker has told me. All the items which we have given notice in the last session, but for the fact the Assembly was preponed, it was agreed that they will be brought in this session. Before we got up for a small recess, then we insisted that it might be placed in the next working day. So far, nothing has come. I am only referring so that you can remember.

We wanted that the records of Ramakrishna Studios should be verified by the leaders of the Opposition. Regarding sanction of loan to Hotel Vishnupriya, we wanted for the inspection of S. F. C. records. We also gave notice regarding posting of Nacharam issue under Rule 329. Regarding appointment of Sri Ramaiah Chowdary in State Financial Corporation we have given notice. He was prosecuted for three times for smuggling and other activities. That has not come and regarding the arrest of Government whip Sri Kishan rao we also gave notice. These are matters of public importance. I am bringing them once again so that you may give instructions to the staff so that it can be included in the Business of the House and discussed.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :- నిన్న జరిగిన ఇష్యూస్‌లో నాది ఒకటి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చేది వుంది.

మిస్టర్ స్పీకర్ :- తరువాత చెప్పండి. ఇప్పుడు కాదు. ప్రొసీజర్ ప్రాలో అవుదాము.

MATTERS UNDER RULE 329;

re : Arrest of News To-day Correspondent at Adilabad.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు కూడా పత్రికా విలేఖరులపై పోలీసుల దాడులు జరుగుతూనేవున్నాయి. ఈవిధంగా పత్రికా విలేఖరులపై పోలీసుల దాడులు జరుగుతున్నాయని మనమిక్కడ అనేకసారులు చర్చించుకోవడం జరిగింది. ఆసిఫాబాద్ 'న్యూస్ టు-డే' పేపరు కరస్పాండెంట్

ఆదిలాబాదు వెళ్లినప్పుడు, అక్కడున్న తన మిత్రుడయిన ఒక టీచరుతో కలిపి, రెండవ సినిమా చూసి, వస్తున్నప్పుడు, అక్కడ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టరు రోడ్డు మీద అతన్ని కొట్టి, పోలీసు స్టేషన్‌కు తీసుకొనిపోయి చితకకొట్టారు. వాళ్లదగ్గరున్న రు. 299 ల లాక్కున్నారు. పత్రికా విలేఖరినని చెప్పినాకూడా, వినిపించుకోలేదు. అసెంబ్లీ ఏమిటి పత్రికా విలేఖరులను కొడితే, ముఖ్యమంత్రిగారు అలాంటిది జరగ కుండా చేస్తామని గట్టి స్టేట్‌మెంట్‌కూడా యిచ్చారని చెప్పినా లెక్కచేయక, అక్కడ కొడితే వారుండవచ్చు, ఇక్కడ కొడితే మీకు దిక్కుకూడా లేదని ఆ సర్కిల్ ఇన్స్పెక్టరు అన్నారు.

(శ్రీ ఇ. వాసుదేవరావుగారు అధ్యక్ష స్థానములో వున్నారు) :- ఈ విషయం గురించి అక్కడి ఎస్. పి. కి చెప్పిన తరువాత ఆయనను రిలీజ్ చేశారు. పత్రికా విలేఖ రులపై దాడులు జరుగుచున్నాయని మీరు ఇక్కడ నుండి పోలీసులకు డైరక్షన్ యివ్వా లని సభ్యులు కోరినప్పటికీ, ఇంకనూ వారిపై దాడులు జరుగుతూనే వున్నాయి. దీని ఫలి తంగా పత్రికా విలేఖరులు ఒకసారి బాయికాట్ చేయగా అట్లాంటిది జరుగకుండా చూస్తా మని ముఖ్య మంత్రిగారు హోమ్‌కూడా ఇస్తూ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారిమీద ఈ విధంగా జరగడానికి కారణం ఏమి? అక్కడ జరిగిన ఈ సంఘటనకు అక్కడి ఇన్స్ పెక్టరుమీద ఏమి చర్య తీసుకున్నారు? ఆ సర్కిల్ ఇన్స్పెక్టరును వెంటనే సస్పెండ్ చేయమని కోరుచున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇపుడు ఒక అర్జంటు విషయాన్ని మంత్రిగారి దృష్టికి తెస్తూ ఉండగా మంత్రిగారు సభలో నుంచి లేచి వెళ్లిపోవడం మంచిది కాదు. దీన్ని బట్టి మంత్రిగారికి ఎంత శ్రద్ధ ఉన్నదీ తెలుస్తున్నది. లేకపోతే యీ 329 మేటర్‌ను వాయిదా వేస్తే ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత తీసుకోవచ్చును. ఎందుకంటే యిది చాలా సీరియస్ మేటర్. మంత్రిగారు యిట్లా సభ నుంచి వెళ్లిపోవడం యీ సభను అవహేళ్యము చేస్తున్నట్లుగా ఉంది.

ఆర్థిక మంత్రి సభలోకి ప్రవేశించారు.

CHAIRMAN :- He will explain. He has gone just now and come.

SRI N. BHASKARA RAO :- I don't know. I will make a statement after learned Members speak.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇవుడు నేను చెప్పేది ఏమిటంటే డెమోక్రటిక్‌గా యీ పత్రికా స్వేచ్ఛను కాపాడుతామని చెబుతూ ఆ విలేఖరులను పోలీసులు పట్టుకొని కొడుతూ ఉంటే ఏమీ చర్యలు తీసుకోవడంలేదు. ఇదే ఆదిలాబాదు విషయంలో

అక్కడ వార్తా పత్రికలను గుంజుకున్నారు. ఆ పేపర్లు తిరిగి యివ్వలేదు. అక్కడ కక్ష సాధింపు చర్యగా పోలీసులు వ్యవహరిస్తున్నారు. కాబట్టి యిందుకు బాధ్యులైన వారిమీద తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మేము యీ పత్రికా విలేఖరులమీద దాడుల విషయంలో యిక్కడ చెబుతూ ఉంటే ఏమైనా వారికి అర్థం అవుతోందో లేదో తెలియడంలేదు. రోజూ ఒక సంఘటన జరుగుతూ ఉంటే యిదెక్కడి అన్యాయం. ఆసిఫాబాదు విలేఖరి అదిలాబాదుకు వచ్చి సినిమా చూసి వెడుతూ ఉంటే పోలీసులు కొట్టడం జరిగింది. ఆయనతోపాటు ఆయన స్నేహితుడైన ఒక ఉపాధ్యాయుని కూడా యీ పోలీసులు కొట్టారు. ఇట్లాంటి పోలీసు ఆఫీసర్లైన వారా లేక నాగరికత ఉన్న వారా? వారు ప్రజా రక్షణకు ఏమైనా పాటుపడుతున్నారా? ఆ విషయం ప్రభుత్వం ఏమైనా ఫీల్ అవుతున్నదా? ఈ విధంగా యీ పోలీసు డిపార్టుమెంటువారు యీ ప్రభుత్వాన్ని ఏ విధంగా బదనాం చేయాలో ఆ విధంగా బదనాం చేస్తున్నారు. ఈ సభలో ముఖ్యమంత్రిగారు చేసిన వాగ్దానాలను అపహాస్యము పాలు చేస్తున్నారు. ఎందుకంటే మేము ఈ శాసనసభలో యింతకుముందే పత్రికలవారి వద్దనుంచి పత్రికలు గుంజుకున్న వారిమీద యాక్షన్ తీసుకోవాలి అంటే, ఆ పేపర్సును సర్క్యులేషన్ కాకుండా చేసారని యిక్కడ తెలియపరిస్తే నోటీసు యిస్తే చర్యను తీసుకుంటామని అని ఆలస్యము చేయడంవల్ల యీ విధంగా యిపుడు జరిగింది. అక్కడ ఒక విలేఖరి, ఒక టీచరు కలిసి రెండవ ఆట సినిమాకు పోయి రావడం తప్పా? పోలీసు వారికి పోలీసు బట్టలు యివ్వడమే కొట్టడానికి లైసెన్సా? ఇదివరకే యీ పోలీసులు 15 రోజులు బంధించడం అన్ ఆథరైజ్‌డ్‌గా పోలీసు స్టేషన్స్‌లో బంధించడం జరుగుతున్నప్పుడు యిపుడు మరల వారు వేసుకున్న ప్రోగ్రాము ప్రకారం ప్రజలను కొడుతున్నారు. దీనిని మాన్పక పోతే యీ ప్రభుత్వం బదనాము అవుతుంది. ఈ రాష్ట్రము పోలీసు రాజ్యము కాకుండా చూడండి. ఈ విలేఖరులమీద జరుగుతున్న దారుణ సమస్యలను మరల యీ హవుస్‌లో లేవనెత్తే అవకాశం లేకుండా యీ ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :- ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత వరసగా ఒక వర్గంమీద ఒక ప్లాను ప్రకారంగా పోలీసులచేత దాడులు జరుపుతున్నట్లు అనిపిస్తున్నది. ఎన్నోసారులు విలేఖరులను యింతకు ముందు కొట్టినట్లుగా యీ సభలో ప్రస్తావనకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు యీ సభలో అటువంటివి జరగవని హామీ యిచ్చారు. ఇపుడు యీ సంఘటనవల్ల వారి హామీ మంటగలిపినట్లు అయింది. ముఖ్యమంత్రిగారు యిక్కడ ఖచ్చితంగా యిక ముందు విలేఖరులమీద పోలీసుల అత్యాచారాలు

జరగవని హామీ యిచ్చిన తరువాత యీ అసిఫాబాదు సంఘటన జరగడం శోచనీయం. నిన్న మొన్న జరిగిన ఆసిఫాబాద్ సంఘటన చాలా హృదయ విదారకంగా ఉంది. ఇక్కడ ఎవరిది తప్పు ఉన్నది. రెండవ ఆట సినిమా చూసి వస్తూ ఉంటే యీ పోలీసు డిపార్టుమెంటువారు విలేఖరినే కాకుండా ఉపాధ్యాయులను కూడా ఎందుకు వదలిపెట్టాలని చెప్పి ఒక ఉపాధ్యాయునికూడా కొట్టారు. ఇట్లా అందరిని కలిపి కొట్టడం ద్వారా యీ పోలీసు డిపార్టుమెంటువారు యీ తెలుగుదేశం ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టారు. అంతేకాకుండా అక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్రామరెడ్డిగారు ప్రతి రోజు రాత్రిపూట వచ్చే పోయే జనాలను యీ విధంగా కొడుతూ చాలా బాధలు పెడుతున్నారని అక్కడ ప్రజలు చెబుతున్నారు. అదే కాకుండా యీ టీచరును కొట్టే సమయంలో ఆయన తాగి ఉన్నారనేది స్పష్టం అవుతున్నది. ఈ విధంగా నిర్లక్ష్యంగా ప్రజలకు యిచ్చిందిని రాంగించే బదులు వారిని యిబ్బంది పెట్టే విధంగా పోలీసు శాఖలోని కొంతమంది అధికారులు ప్రవర్తించడం చాలా శోచనీయం. అక్కడ ఉన్న ఎస్. పి. గారు చొరవ తీసుకొని వారి బాధ్యతలు మరవకుండా సమయస్ఫూర్తిగా యాక్షన్ తీసుకోవడంవల్ల కొంత మేలు జరిగింది. ఇక్కడ ముఖ్యమంత్రిగారు యిచ్చిన హామీలను యీ పోలీసువారు ఏమీ విలువ యివ్వడంలేదు. ఇట్లా విలేఖరులపైన, టీచర్స్ పైన, ఎడ్వకేట్స్‌పైన జరిగే యీ అత్యాచారాలమీద ముఖ్యమంత్రిగారు యిక్కడ ఒక నిర్దుష్టమైన ప్రకటన చేయాలి. ముఖ్యమంత్రిగారు యిక్కడ ముందుగా అటువంటి వారిని సస్పెండ్‌గాని టెర్మినేట్‌గాని చేస్తామని హామీ యిచ్చారు. ఇప్పుడు యిక్కడ ముఖ్యమంత్రిగారు హామీలు ఇచ్చినంతమాత్రాన కొత్తదనం ఏమీ ఉండదు. ఆ హామీలను నెరవేర్చడానికి పటిష్టంగా మెషనరీని ఏర్పాటు చేస్తారా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

కుమారి కె. ప్రసూన (సనత్‌నగర్) ఆదిలాబాదులో రాజయ్య అనే విలేఖరిపైన పోలీసులు దౌర్జన్యము చేసారని పత్రికలలో చూసాము, నారాయణస్వామి అనే టీచరును కూడా కొట్టారని పేపర్లో చూసాము. ముఖ్యమంత్రిగారు యీ ప్రజాస్వామ్య పరిరక్షణకు దోహదం చేస్తున్న యీ పత్రికా విలేఖరులను కొట్టడం విషయంలో యిక్కడ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఎన్ని హామీలు యిచ్చినా క్రింద ఉన్న పోలీసులు యిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అవుతున్నారు. ఇపుడు వచ్చిన పేపరు స్టేటుమెంటుద్వారా రెండు వెర్షన్స్ యిందులో వినిపిస్తున్నాయి, సినిమానుంచి వచ్చే ఈ విలేఖరిని, ఉపాధ్యాయుణ్ణి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు వ్యభిచార గృహంలో ఉండగా కొట్టారని ఒక వెర్షన్ ఉన్నది. రెండవ వెర్షన్ ఏమంటే ఆ ఇన్‌స్పెక్టరు తాగిన మైకంలో ఉండి ఆ విధంగా సినిమానుంచి వస్తున్నవారిని కొట్టారని ఉన్నది.

ఈ రెండూ తప్పుల క్రిందకే వస్తాయి. ఇద్దరు తప్పు చేసిన వ్యక్తులే అవుతారు. ప్రధాన న్యాయమూర్తి తప్పు చేసినా రాజ్యాంగపరంగా న్యాయస్థానంలో దోషిగా నిలబడాలి. అదేరకంగా ఆ ఇద్దరు వ్యక్తులు నిజంగా వ్యభిచార గృహం నుండే వస్తుంటే దోషులే. తప్పు చేయకపోయినా, జరిగిన విషయములో ఇన్స్పెక్టరు కొట్టడం జరిగితే అతనిని ఎందుకు సస్పెండు చేయకూడదు ?

10-30 a. m. ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థికమంత్రి (శ్రీ నాదెండ్ల భాస్కర రావు) :-

ఆసిఫాబాదుకు చెందిన ఈనాడు దినపత్రిక విలేఖరి శ్రీ రాజయ్య 19-3-1984 న అదిలాబాదు వెళ్లారు. అక్కడ తన స్వంత పని చూసుకొని అదిలాబాదులో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న తన స్నేహితుడు శ్రీ పి. వి. నారాయణస్వామితో కలసి భోజనం చేసి, మరొక స్నేహితునితో పాటు అదిలాబాదులోని అన్నపూర్ణ థియేటరులో "నాయుడుగారి అబ్బాయి" సినిమా రెండవ ఆట చూడడానికి వెళ్ళారు. సినిమా పూర్తి అయిన తరువాత యీ ముగ్గురూ ఒక వ్యభిచారిణిని వెంట తీసుకొని వెళ్లి పట్టణంలోని మోచిగల్లి ప్రాంతం సమీపాన అసభ్యకరమైన పనులు చేస్తున్నారు. ఆ ముగ్గురు వ్యక్తులు - ఆ స్త్రీ చేస్తున్న అసభ్య కార్యకలాపాలను ఆ ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న అదిలాబాదు పోలీసు ఇన్స్పెక్టరు, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టరు, ఇద్దరు కానిస్టేబుళ్ళు చూశారు. పోలీసులు తమ వాహనాన్ని ఆపగానే ఆ ముగ్గురు వ్యక్తులు పరిగెత్తడం ప్రారంభించారు. శ్రీ పి. వి. నారాయణస్వామి క్రింద పడినారు. ఆయన చేతిమీద, మోకాళ్ళమీద స్వల్పంగా గీసుకుపోయి గాయాలయినాయి. ఇన్స్పెక్టరు ఆ ముగ్గురిని, స్త్రీని అదిలాబాదు పోలీసు స్టేషనుకు తీసుకువచ్చి ఆంధ్ర ప్రదేశ్ టవున్ న్యూసెన్స్ చట్టంలోని 3వ సెక్షన్ క్రింద వారిమీద 62/84 నుండి 65/84 నెంబర్లలో స్వల్ప నేరాలుగా కేసులను రిజిస్టరు చేయడం జరిగింది. శ్రీ రాజయ్య తాను ఆసిఫాబాదు నుండి వచ్చిన 'న్యూస్టుడే' విలేఖరినని పోలీసు స్టేషనులో చెప్పారు. శ్రీ రాజయ్యకు జామీను ఏర్పాటు చేసేందుకు వీలుగా అదిలాబాదులోని ఇండియన్ ఎక్స్ ప్రెస్ 'విలేఖరి శ్రీ కృష్ణయ్యతో మాట్లాడడానికి రాజయ్యను అనుమతించడం జరిగింది. ఇండియన్ ఎక్స్ ప్రెస్ విలేఖరి శ్రీ కృష్ణయ్య అదిలాబాదు పోలీసు సూపరింటెండెంటుతో సంప్రదించి ఈ సంఘటనను గురించి ఆయనకు తెలియచేశారు. నిందితుడ్ని జామీనుపై విడుదల చేయవలసిందని పోలీసు సూపరింటెండెంటు స్టేషను హవుస్ ఆఫీసరును ఆదేశించారు.

విలేఖరిని, ఆయన స్నేహితుడిని చట్ట విరుద్ధంగా అరెస్టుచేసి కొట్టారన్న ఆరోపణ నిజం కాదు. 21-3-1984 న ఈనాడులో ప్రచురించినట్లుగా నిందితుని వద్దనుండి పోలీసులు రు. 279 తీసుకుని, పోలీసు సూపరింటెండెంటు జోక్యంవల్ల ఆ డబ్బు తిరిగి ఇచ్చారన్న

మాటకూడా నిజం కాదు. శ్రీ రాజయ్యపైన ఆయన బృందంలోని మరి ఇద్దరి పైన ఇన్స్పెక్టరు ఎవరైనా పోలీసు అధికారులుకానీ దౌర్జన్యం జరపలేదు. ఉపాధ్యాయుడు శ్రీ పి. వి నారాయణస్వామి పోలీసులను చూసి పరిగెత్తుతూ క్రింద పడినప్పుడు ఆయన చేతులు, మోకాళ్ళు కొద్దిగా గీసుకుపోయి స్వల్పంగా గాయాలు తగిలాయి. అయితే పోలీసులు తమపై దౌర్జన్యం జరిపారని వారు పోలీసు సూపరింటెండెంటుకు ఫిర్యాదు చేయగా, పోలీసు సూపరింటెండెంటు నిందితులను వెంటనే వైద్య పరీక్షకు పంపవలసిందిగా ఆదేశించారు. శ్రీ పి. వి. నారాయణస్వామికి చేతులమీద, మోకాళ్ళమీద గీసుకుపోయిన గాయాలు మాత్రమే ఉన్నట్లు వైద్య ధృవపత్రంలో సూచించారు. వైద్య ధ్రువపత్రం ప్రకారం 'న్యూస్ టుడే' విలేఖరి శ్రీ రాజయ్య శరీరం మీద గాయాలు లేవు. పోలీసు సూపరింటెండెంటు వెంటనే సవివరమైన దర్యాప్తు జరపవలసిందని ఆదిలాబాదు సబ్-డివిజన్ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటును ఆదేశించారు. ఆయన నివేదిక అందవలసి ఉంది.

ఆ ముగ్గురి పైన, ఆ స్త్రీపైన ఆంధ్ర ప్రదేశ్ టవున్ న్యూసెన్సు చట్టం 3వ సెక్షను క్రింద 62/84 నుండి 65/84 నెంబర్లలో స్వల్ప నేరాలుగా కేసులను రిజిష్టరు చేశారు. 20-3-1984న ఆదిలాబాదు జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో చార్జి షీట్లను దాఖలుచేశారు. ఆ నల్గురికీ కోర్టు సమన్లను జారీ చేయడం జరిగింది. కేసు 27-3-84 న విచారణకు వస్తుంది.

శ్రీ రాజయ్య, ఆయన స్నేహితునితో కనుగొన్న స్త్రీ ఆదిలాబాదు సమీపంలో ఉన్న గుడిహత్నూరుకు చెందింది. ఆమె చెడు నడవడి గల స్త్రీ. వ్యభిచారం వృత్తి కోసం ఆమె తరచూ ఆదిలాబాదు వస్తూ ఉంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, మంత్రిగారు చక్కటి కథ అల్లారు. కథ బ్రహ్మాండంగా ఉంది. పోలీసులు తరచుగా అల్లే కథే ఇక్కడకూడా అల్లారు. వారి దయాదాక్షిణ్యం చూడండి. స్వల్పమైన కేసు పెట్టారుట. నిజంగా ఇంత పెద్ద నేరం జరిగితే స్వల్ప నేరంగా కేసు పెట్టడం బట్టే అర్థం చేసుకోవచ్చును. అసలు వారా పని చేస్తుంటే తీసుకు వచ్చి, కేసు పెట్టడానికి బదులుగా, మోకాలు మీద గీసుకుపోయిన దానికి వైద్య పరీక్షకు పంపారు. మిగతా దానికి పంపలేదు. స్వల్పమైన కేసు పెట్టారు. దీనిలోనే ఉంది కథంతా. దీనిని గమనించాలని కోరుతున్నాను. ఇది వాస్తవం కాదు. ఎందుకంటే పోలీసులు అల్లిన కథ. వారికి చేతనైనది. ఇటువంటి స్త్రీలతో వారికి సంబంధం ఉంటుంది కనుక ఎవరినో పట్టుకుని తీసుకు వచ్చి సాక్ష్యం పెట్టుకుంటారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :- అధ్యక్షా, ఏది కథలో ఏది నిజమో నాకన్నా వారికే తెలుసు. ఉన్న స్టేటుమెంటు చదవడమే మంత్రిగా నా ధర్మం. విషయం విపులీకరించి చెప్పడం జరిగింది. క్లారిఫికేషన్స్ అడిగితే చెపుతాను కాని సభ్యులు ఉపన్యాసాలు ఇస్తే చెప్పడం సంభవం కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ప్రభుత్వం గుర్తించవలసిన బాధ్యతకూడా ఉంది. బాధ్యులైన వారితో విచారణచేయించండి. నిజంగా వాస్తవమే కనుక అయితే స్వల్పమైన కేసు ఎందుకు పెట్టారు ? వారిపైన చర్య తీసుకోవాలి. కనీసం జిల్లా కలెక్టరు స్థాయిలో ఎంక్వయిరీ చేయించాలి. పోలీసులు చెప్పిన కథే, మంత్రిగారు సభలో చదవడం కాదు. ఈ పనికి మంత్రిగారు అక్కరలేదు, ఎవరైనా చేయగలరు. దీని వలన ఉపయోగం లేదు. పౌరుల హక్కులు సంరక్షించబడవు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఆ నాడు రాత్రి వాళందరూ నిజంగా ఆ కేసులో ఇన్‌వాల్వ్ అయి ఉంటే అరెస్టు చేసిన తరువాత, రాత్రే ఎందుకు విడిచి పెట్టారు ? అందరినీ మెడికల్ టెస్టుకు పంపారా ? ఇల్లీగల్‌గా ఈ కార్యక్రమం చేస్తున్నట్లు మెడికల్ రిపోర్టులో వచ్చిందా ? అది రాకుండా ఎట్లా చెబుతారు ?

శ్రీ ఎం. రామకృష్ణారావు :- అధ్యక్షా, ఇదే కాదు. రెండవ ఆట సినిమాకు వెళ్లి వస్తుంటే ఎన్నో ఇటువంటివి జరుగుతున్నాయి. కొత్తగూడెంలో రెండో ఆట సినిమాకు వెళ్ళి వచ్చేవారు తమ టికెట్స్ కౌంటర్ ఫాయిల్స్‌ను ఉంచుకోవాలని, పోలీసులు కొడితే తమ బాధ్యత కాదని పోలీసు అధికారులు మైకుపెట్టి ప్రచారం చేయించారు. అంటే టికెట్స్ ఉంటేనే, వారికి రక్షణ ఉంటుంది లేకపోతే లేదు. విలేఖరిని కొట్టారు కనుక ఈ కేసు బైటకు వచ్చింది. కాని ప్రతి టవున్‌లోనూ ఈ పరిస్థితి ఉంది. కాకి లాగు, చొక్కా, ఎర్ర టోపీ పెట్టుకుంటే వారికా అధికారం రావడమనేది బ్రిటిష్ కాలం నుంచి వస్తోంది. టీచర్‌మీద పత్రికా విలేఖరిమీద జరిగిన ఈ దౌర్జన్యం విషయంలో మంత్రిగారు పోలీసుల నుండి వచ్చిన రిపోర్టు చదివారు. కాని వాస్తవంగా పోలీసులు చెప్పే కథకూ, మేము చెప్పే దానికి సంబంధం లేదు. కనుక ప్రత్యేక అధికారితో విచారణ చేయించాలి, వాస్తవాలను బయటకు తేవాలి.

SRI N. BHASKARA RAO :- Sir, the correspondent has misused the privilege that is conferred on him. He has deliberately misued this. As a matter of fact, the D. S. P., has already been authorised and he was asked to enquire in to. The details will come and as such there is no case in this matter to argue before this Hon'ble House.

శ్రీ ఎం. రామకృష్ణారావు :- అధ్యక్షా, పోలీసు ఆఫీసరుతో విచారణ చేయించడం కాదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- పోలీసులు కథ అల్లుతున్నారు. వాస్తవం కాదు. జిల్లా కలెక్టరుతో విచారణ చేయించాలి.

మిస్టర్ స్పీకర్ :- ఎవరి కథలు వారు చెబుతారు. ఏం చేయమంటారు ?

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- వాస్తవం తెలుసుకోడానికి కలెక్టరుతో ఎంక్వయిరీ చేయించమనండి.

మిస్టర్ స్పీకర్ :- కేసు లేదని మంత్రిగారు అంటున్నారు. ఎట్లా ?

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- మంత్రి గారు చెప్పింది వాస్తవం కాదు. పోలీసు అధికారితో విచారణ వలన ఉపయోగం లేదు. కలెక్టరుతోనే విచారణ చేయించాలి.

శ్రీమతి ఎం. స్వరాజ్యం :- ఇది చాలా సీరియస్ విషయం. విలేఖరులకే పౌర హక్కులు లేని పరిస్థితులు వచ్చి గ్రామీణ ప్రాంతాలలో దొంగ, చీకటి ఏకమౌతున్న యీ దశలో కుంభకోణాలను, అక్రమాలను బైట పెట్టే వాళ్ల విలేఖరులు ఆశా కిరణంగా పని చేస్తున్నారు. వాళ్ల రక్షణ విషయంలో ప్రభుత్వం బాధ్యతా రహితంగా వుండడం మంచిది కాదు. మంత్రిగారు చదివింది ముఖ్యంగా పోలీసులు పంపారు మేము చదివాము అంటే మంచిది కాదు. అసెంబ్లీలో వచ్చిన ప్రశ్నకు సమాధానంగా పోలీసులు యిచ్చిన రిపోర్టును మంత్రిగారు చదవడం సరైనది కాదు. కలెక్టరు చేత విచారణ చేయించాలి. మంత్రిగారు యిక్కడ స్టేట్‌మెంటు చదివే ముందు తనకు తాను చదువుకుని, దానిలో నిజా నిజాలు గురించి తెలుసుకుని బాధ్యతతో సమాధానం చెప్పాలి కానీ వాళ్ల పంపారు నేను చదివాను అని చెప్పడం సరైనది కాదు. అందుకని కలెక్టరు చేత విచారణ జరిపించాలి. ఎవరు తప్పు చేసినా శిక్షించవచ్చు. దానిని ఎవరైనా ఒప్పుకుంటారు. ఏ పత్రికలు అయితే తెలుగుదేశం ప్రభుత్వాన్ని 9 నెలలలో గద్దె ఎక్కించాయో, ఆ పత్రికల విలేఖరుల మీదనే కర్రతీసుకుని యీ విధంగా అత్యాచారాలు, అక్రమాలు జరిపే ప్రభుత్వంగా తయారు అయితే, ఆ పోలీసులు యీ విధంగా హింసిస్తూ వుంటే, మీరు రక్షణ యివ్వలేకపోతే, ఆ పత్రికలే యింకో 9 నెలలలో మిమ్మలను దింపి కూర్చోబెడతాయనే విషయం జ్ఞాకపం చేసుకుని కలెక్టరు చేత న్యాయ విచారణ జరిపించాలని కొరుతున్నాను.

శ్రీ ఎస్. భాస్కరరావు :- కలెక్టరు రిపోర్టు యివ్వవలసిన పని లేదు. డి. ఎస్. పి. ని అధికారిగా వేసాము. ఆయన రిపోర్టు యిచ్చిన తరువాత ఆలోచన చేసి చేస్తాము. ఇప్పుడు వున్న మెటీరియల్ మీద

I am thoroughly satisfied with the material that is made available. There is no need for further investigation on this.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, విషయాన్ని కలెక్టరు చేత విచారణ చేయించాలని మేము కోరాము ....

మిస్టర్ స్పీకర్ :- వారు అవసరం లేదంటున్నారు. మీరు ప్రతి ఇష్యూ మీద యిలా మాట్లాడితే ఎలా ? కలెక్టరు ఎంక్వయిరీ చేస్తారా ? అది కేసు మీద ఆధారపడి వుంటుంది. గవర్నమెంటుకు కేసు లేదనుకోండి —

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- (ఇంటరప్షన్స్)

MR. SPEAKER :- The Government feels that there is no case at all ... Government has turned down the proposals.
డి. ఎస్. పి. చేత విచారణ చేయిస్తున్నారు గదా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- కలెక్టరు చేత చేయించండి.

(ఇంటరప్షన్స్) (Bell)

మిస్టర్ స్పీకర్ :- కెన్ యు డిమాండ్ ? సీనియర్ లెజిస్లేటర్ అయి వుండి మీరు యిలా మాట్లాడడం బాగా లేదు. యు కెన్ ప్రొటెస్ట్ ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇది సరైన పద్ధతి కాదు.

(ఇంటరప్షన్స్)

SRI V. LAKSHMINARAYANA RAO (Kodad) :- Sir, Point of Order ; Can they force an issue like this ?

MR. SPEAER ;- No, they cannot do like this.

SRI V. LAKSHMINARAYANA RAO :- Sir, that is what I am saying. Under 329, they can seek only clarifications but they cannot force an issue like this.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఇది చాలా సీరియస్ విషయం. కలెక్టరు చేత ఎంక్వయిరీ చేయించాలి.

మిస్టర్ స్పీకర్ :- మీరు డిమాండ్ చేస్తే ఒప్పుకోవాలా ? అలా రూల్ ఎక్కడుందో చూపండి.

You have protested but the Government has turned down the proposal. What can I do ?

శ్రీ ఎన్. భాస్కరరావు :- డి. ఎస్. పి. ని పంపాము. వారు ఎంక్వయిరీ చేసి రిపోర్టు పంపిస్తారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- (ఇంటరప్షన్)

శ్రీ ఎస్. భాస్కరరావు :- నన్ను మాట్లాడనివ్వండి. మీరు అపోజిషన్‌లో వున్నారుగదా, హౌస్ అంతా మీరేనని అనుకుంటే మేము 200 మందిమి వున్నాము. 200 మంది మాట్లాడరారు. గౌరవ సభ్యులు గమనించాలి. ఎవరి స్థానాన్ని వారు గ్రహించుకోవాలి. అర్థం చేసుకుని మాట్లాడాలి. 329 లో క్లారిఫికేషన్ అడిగినప్పుడు దానికి సమాధానం ఇచ్చాము. డి. ఎస్. పి. ని పంపించాము. వారు విచారణ చేసి రిపోర్టు ఇచ్చాక అందులో పొరపాటు వుంటే కలెక్టరును పంపిస్తాము. కానీ సభ్యులు తమకిష్టమైనట్లు ఆదేశాలు ఇస్తేమాత్రం ప్రభుత్వం పంపిస్తుందని అనుకొంటున్నారా ?

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :- (ఇంటరప్షన్)

Mr. Speaker :— You please resume your seat or you go out.

మీలాంటి వారు కూడా సభా మర్యాదలు పాటించకపోతే నేను విచారిస్తున్నాను.

You can raise an issue and you can protest but you cannot demand as you like.

Now let us take up another matter under Rule 329 please.

Re :- Retrenchment of employees in SETWIN Organization.

శ్రీ టి. సీతారామ్ :- అధ్యక్షా, 9-12-1983 న 30 మంది సెట్విన్ ఉద్యోగులను కనీసం యింటిమేషన్ లేకుండా వుద్యోగాలనుంచి తీసివేసినారు. ఈ యిల్లీగల్ యాక్షన్స్ మీరు చేసారు అనేది ఏది మెన్షన్ చేయకుండా 30 మందిని మేనేజ్‌మెంటు వాళ్ళు బైటకు గెంటివేసారు. వాళ్ళకు 4, 5 సంవత్సరాలు సర్వీసు వుంది. వాళ్ళను మీరు ఏ పరిస్థితులలో వుద్యోగాలనుంచి తీసివేసినారు డైరెక్షన్‌కూడా వుంది. దానిని పాటించకుండా వుద్యోగాల నుంచి తీసివేసి రెండు సంవత్సరాల రాయితీలు, జీతాలు యిచ్చి వాళ్ళను తీసివేసారు. ముఖ్యమంత్రిగారికి రిప్రెజెంటేషన్ యివ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారు వాళ్ళను ఖచ్చితంగా తిరిగి వుద్యోగాలలో తీసుకోవలసిందని హామీ యిచ్చారు. ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చినప్పటికి కూడా తిరిగి ఉద్యోగాలలో తీసుకోవడం జరగలేదు. ఇప్పుడు సీనియర్స్ చాలా సఫర్ అవుతున్నారు. ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చినప్పటికికూడా మేనేజింగ్ డైరక్టరును అడిగితే సెక్రటరీని అడగమంటున్నారు. సెక్రటరీని అడిగితే మేనేజింగ్ డైరెక్టరును అడగండి అంటున్నారు. ముఖ్యమంత్రిగారు వాళ్ళను వుద్యోగాలలో తీసుకోవలసిందని చెప్పినా కూడా అధికారులు పట్టించుకోలేదు. వారు ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా వున్నారు. వాళ్ళకు యింకో వుద్యోగం సంపాదించుకోవడానికి కూడా వయస్సు దాటిపోయింది. ఈ పరిస్థితులలో వారిని బైటకు పంపించివేయడం దారుణం. ఏ కారణంవల్ల ముఖ్యమంత్రిగారు యిచ్చిన హామీని అక్కడ వున్న అధికారులు అమలు జరపడంలేదు ?

దాని వెనకాల వున్న కారణాలు ఏమిటి ? కొత్త బ్రాంచెస్ పెడతాము. దానిలో తీసుకోమంటున్నారు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి బల్ల గుద్దుతూ నిలబడిరి)

శ్రీ ఎన్. భాస్కరరావు :- గౌరవ సభ్యులను మరల మనవి చేస్తున్నాను. మరల, మరల విపులీకరిస్తాను. ఇంత ఎక్స్‌పీరియన్స్ వున్న శాసనసభ్యులు యీ విధంగా చేయడం మంచిది కాదు. ఆఫీసర్‌ని అప్పాయింట్ చేశాను. డి. ఎస్. పి. ఎంక్వైరీ చేసిన తరువాత తృప్తిగా లేకపోతే ఆలోచన చేస్తామని చెబుతున్నాను. అది ఎడ్మినిస్ట్రేషనా ఏమిటి ?

The whole process is being misutilised here. It may not be tolerated. Administration has to be run as administration.

MR. SPEAKER :- I will have to name them. That is all. Do not provoke me further. You have said so many things. Please sit down.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- మమ్ములను కూడ చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- ఏమి చెబుతారు ? కూర్చోండి.

శ్రీ టి. సీతారాం :- వారు ఎంత సీరియస్ అనుకొంటున్నారో నేను కూడ అంత సీరియస్‌గా చెబుతున్నాను. వీరిని ఉద్యోగమునుంచి తీసివేసి వేరేవారిని డెప్యుటేషన్ మీద తీసుకువస్తున్నారు. తీసివేసిన ఉద్యోగుల జీతాలు 500, 000 వుంటే డెప్యుటేషన్ మీద తీసుకువచ్చిన వారికి 1500 నుంచి 2000 వరకు జీతమిస్తున్నారు. ఈ డబ్బుతో తీసివేసినవారిలో ముగ్గురికి చొప్పున జీతము యివ్వవచ్చు. 30 మంది.

(శ్రీ రాఘవరెడ్డిగారు యింకా బల్ల గుద్దుతూనే వున్నారు.)

మిస్టర్ స్పీకర్ :- అది మర్యాద కాదు. నాకు తెలియక కాదు.

I know how to deal with the Members. Do not provoke me further. What is this ?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఒక మాట చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- మీలాంటి సీనియర్ సభ్యులు ఇట్లా చేయడం మంచిదికాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఒక్క మాట చెప్పనివ్వండి.

మిస్టర్ స్పీకర్ :- ఏమి చెబుతారు. మీ ప్రపోజల్ గవర్నమెంటు అంగీకరించలేదు. ప్రొటెస్ట్ చేయాలి.

శ్రీ టి. సీతారాం :- వారికి సభా సాంప్రదాయాలు తెలియవని ఎవ్వరూ అనుకోరు. సీరియస్ యిష్యూపైన మాట్లాడుతున్నప్పుడు గౌరవ సభ్యులు ఆలోచన చేయకుండా ఇట్లా చేయడం తీవ్ర పరిణామము. మొత్తం 30 మంది ఉద్యోగులను తొలగించారు. వారికిస్తున్న జీతం రు. 500,600. డెప్యుటేషన్‌మీద తీసుకున్నవారికి ఒక్కొక్కరికి 1500, 2000. ఈ జీతముతో ముగ్గురిని వేసుకొనవచ్చు.

మిస్టర్ స్పీకర్ :- రాఘవరెడ్డిగారూ యిది పద్ధతేనా ?

Re : Retrenchment of employees in Setwin Organization.

శ్రీ ఎ. మదనమోహన్ :- గౌరవ సభ్యులు, సీనియర్ సభ్యులు. వారు స్టేటు మెంటు చేయదలచుకొంటే చేసి వాక్ ఔట్ చేయవచ్చును కాని

my personal sympathies are there—not with the party but with the individual, since I know them for long. One is a heart patient and the other is a B. P. patient.

Mr. Speaker: That is why I am not taking the extreme course.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- ఒక్క మాట చెప్పనివ్వండి. అధ్యక్షా, కనీసం కలెక్టరుచేత విచారణ చేయించాలని అడిగాం. వారు కాదని అన్నారు. డి. ఎస్. పి. ఎంక్వయిరీ సరిపోతుందంటున్నారు. మేము చెప్పినట్లు చేస్తే ప్రభుత్వం నడవదు అంటున్నారు. ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిరసనగా నేను, మా పార్టీసభ్యులము వాక్ ఔట్ చేస్తున్నాము.

శ్రీ రాఘవరెడ్డి :- వారి పార్టీ -(సి.పి.ఎమ్.) వాక్ ఔట్ చేసిరి.

శ్రీ టి. సీతారాం :- అధ్యక్షా, 30 మంది సెట్విన్ ఎంప్లాయీస్‌కి 9-12-83 నాడు టెర్మినేట్ చేస్తూ ఆర్డర్స్ యిచ్చారు. ఇప్పుడు పనిచేస్తున్న వారికి ఏ అర్హతలు వున్నాయో తీసివేయబడినవారికి అవే అర్హతలు వున్నాయి. తీసివేయబడినవారికి 4, 5 సంవత్సరాల సర్వీస్ వుంది తీసివేసిన తరువాత వీరు కోర్టుకు వెళ్ళారు. వీరిని తిరిగి అబ్‌జార్బ్ చేసుకోవాలని కోర్టు డైరక్షన్ యిచ్చింది. దానిని పాటించకుండా 'మీకు 2 సంవత్సరాల జీతం యిస్తాము, దానిని తీసుకుపొండి' అని ఆర్డర్ రెడీ చేశారు. అప్పుడు మేము ముఖ్యమంత్రిగారి దగ్గరకు మెమోరాండం తీసుకు వెళ్ళాం. వారిని పనిలోకి తీసుకొంటామని ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు. దానికి సంబంధించిన అధికారులతో చెప్పడం జరిగింది. ఇట్లా చెప్పిన తరువాత వీరిని ఉద్యోగములలోకి తీసుకోకుండా అక్కడున్న అధికారులు నిర్లక్ష్య, మొండి వైఖరితో, ప్రెస్టేజి కోసం పోయి 30 కుటుంబాల వారిని నడి వీధుల్లో పడవేశారు. సెక్రటరీగారితోను, కమీషనర్‌గారితోను మాట్లాడితే మేనేజింగ్ డైరెక్టరు తీసుకొంటే మాకు అభ్యంతరం లేదు అన్నారు. సెక్రటరీగారు చెబితే తీసుకొంటామని ఎం. డి; ఇలా ఒకరిపైన ఒకరు నెట్టుకొంటూ 30 మంది జీవితాలతో ఆట ఆడుకొంటున్నారు. 500, 600 లతో పని చేస్తున్నవారిని తీసివేసి రు. 1500, 2000 ల జీతములతో వేసుకొనవలసిన అవసరం ఏమి వచ్చింది? ముఖ్యమంత్రిగారు తీసుకొంటామని చెప్పారు. 4, 5 సంవత్సరాల సర్వీసు వుంది. కోర్టు డైరెక్షన్‌ని నిర్లక్ష్యము చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి డైరెక్షన్ వెళ్ళినప్పటికి మేనేజిమెంటు ఇంత నిర్లక్ష్యవైఖరితో బిహేవ్ చేస్తుంటే అధికారులమీద ఎందుకు చర్య తీసుకోరు?

ముఖ్యమంత్రిగారు చెప్పినప్పటికీ వారు ఎందుకు అట్లా ప్రవర్తిస్తున్నారు? బ్రాంచి ఓపెన్ అయిన తరువాత తీసుకుంటామని అంటున్నారు. ఇప్పటికే వారికి ఏజ్ దాటిపోయింది. అందుచేత తక్షణమే వారిని సర్వీసులోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

11-00 a. m.

شری سید باقر آغا - جناب اسپیکر صاحب سٹ ون کے تعلق سے جو ابھی گفتگو ہورہی [illegible] سب یہ کہنا چاہتا ہوں کہ 1979ء میں خود روزگار اسکیم کے [illegible] ادارہ قائم کیا گیا تھا اس سے سب ہی لوگ واقف ہیں اگر [illegible] تو یہ دوسری بات ہے لیکن جاننا چاہئے صرف اور صرف اربڈ [illegible] کی بیروزگاری کو دور کرنے کیلئے یہ ادارہ قائم کیا گیا [illegible] جو حکومت آئی اس سے یہ اندازہ ہوا چونکہ پرانے [illegible] اسکو رفتہ رفتہ ختم کردینا چاہتی [illegible] ہے پرانے شہر کی طرف یہ ختم ہوجاتے - میں یہ کہنا چاہتا ہوں کہ [illegible] ملازمین کو بھی داخل کیا [illegible] جارہا ہے - اگر فنڈ کی کمی ہے تو کیا قانون کا [illegible] - کام کرنے والے 5 بجے تک میز پر کام کرتے ہیں 5 بجے کے [illegible] ہے کہ کل سے آپ تشریف نہ لائیں [illegible] وہ ملازمین جو 4 سال سے کام کررہے تھے - ان لڑکوں کیلئے کسی قسم کی [illegible] کی ضرورت نہیں - ہم بیکار کا مسئلہ لیکر بیٹھے ہیں صرف ہمارے پاس وہ جو اقلیتی فرقہ سے تعلق رکھتے ہیں یہ وہ افراد ہیں جب چاہیں جیسے چاہیں انکو ڈھکیل کر نکال دیا جاسکتا ہے - جہاں تک روزگار کا تعلق تھا میں سمجھتا ہوں اسمیں سٹ ون جن [illegible] کے سہارے پر اولڈ سٹی والے کچھ سوچ رہے تھے اس کو ختم کرنے کا مطلب یہ ہوا کہ اس فرقہ کو نظرانداز کر کے تباہ کرنا چاہتے ہیں - میں نے اس وقت مطالبہ کیا تھا آج بھی میں یہ مطالبہ کررہا ہوں فنڈ صرف وہاں ہوتا ہے جہاں اولڈ سٹی خصوصاً مسلمانوں کا ذکر ہوتا ہے میں یہ پوچھنا چاہتا ہوں ڈپوٹیشن پر جو عہدیدار لائے گئے ہیں انکو واپس کیوں نہیں کیا جاتا اگر انکو واپس کیا جاتا تو فنڈ کا سوال ہی نہیں ہوتا - اسکی تحقیقات کریں مجھے اس کا جواب ملنا چاہئے چیف منسٹر صاحب یہاں پر موجود نہیں ہیں سٹ ون

میں 86 ملازمین کا نام لکھا ہوا ہے لیکن اس وقت جو نام کررہے ہیں وہ صرف 30 یا 35 ہی سے بڑھ کر نہیں ہیں شاید 32 ہیں باقی رجسٹر میں بوگس نام ہیں جو بوگس نام سے تنخواہ لیکر سب عہدیدار بانٹ لے رہے ہیں ۔ بانٹ لینے کیلئے فنڈ آگیا' غریبوں کو جو نکال دیا گیا انکو تو فنڈ نہیں ہے ہم کو بہت تکلیف پہونچی تھی جو سٹ ون کیے ملازمین آئے تھے اس وقت چیف منسٹر اپنے چیمبر میں تھے [illegible] میں تے [illegible] ملازمین کو اپنے [illegible] ساتھ لیکر چیف منسٹر صاحب کے چیمبر میں پہونچا وہ جانتے ہیں اگر وہ ہوتے تو جواب دیتے ۔ ملازمین کا کیا حال [illegible] [illegible] ڈاکٹر یہ کہہ رہے تھے کہ ہماری بیروزگاری کا مسئلہ آگیا ہے ہم/دو روٹی سے کھانے کیلئے کچھ نہیں ہے تو انہوں نے آگے بڑھ کر ایک عورت کے سر پر ہاتھ رکھ کے کہا کہ ہم آپ لوگوں کو بیروزگار ہونے نہیں دینگے میں فون کر رہا ہوں انکو واپس لے رہے ہیں وارڈن صاحب کہتے ہیں کہ ہمارے پاس ایسا کوئی فون نہیں آیا' چیف منسٹر صاحب سر پر ہاتھ رکھکر غلط باور کرایا ، دھوکہ دیا کہ یہ مثل مشہور ہو گئی کہ بعض کا ہاتھ ایسا ہوتا ہے جہاں ہاتھ رکھے وہ چیز غائب ہو جاتی ہے سر پر رکھا وہ سر غائب ہوگیا پتہ نہیں ۔ اگر فون کئے ہیں تو آفیسرس کا یہ عالم ہے کہ چیف منسٹر کا فون سننے تیار نہیں ہے۔ تو پھر یہ حکومت کا کیا ہوگا خصوصاً حکومت میں بسنے والے اقلیتوں کا' کیا ہوگا جب کوئی مسلمانوں کی چیز ہوتی ہے تو حکومت ہماری اس میں پیش پیش ہوتی ہے اس کو ختم کرنے کے لئے ۔ اس لئے میں ایک لفظ کہکر میں اپنی تقریر کو ختم کروں گا نقط عیادتوں کے موقع پر نمازوں میں شریک ہوجانا ہمارے ساتھ نماز پڑھ لینا ہمدردی نہیں ہے ہماری بیروزگاری کو دور کرنا یہ ہمدردی ہے اس کا جواب دیجئے اور اس کا ثبوت دیجئے ۔

شری سلطان صلاح الدین اویسی ۔ جناب اسپیکر صاحب ، سب سے پہلے میں یہ جاننا چاہتا ہوں کہ اس سوال کا جواب کون دینے والے ہیں ، یہ بتائیے کہ آیا اس گورنمنٹ میں کس کا حکم چلتا ہے چیف منسٹر صاحب کے آرڈر کی کوئی سننے والا نہیں ہے کیا آج آندھراپردیش کی گورنمنٹ بغیر چیف منسٹر کے نہیں چل سکتی ؟ چیف منسٹر صاحب آرڈر دیتے ہیں لیکن آپ کے لوگ اس آرڈر کو [illegible] نہیں کرتے ۔ میں سمجھتا ہوں کہ 23 سال میں یہ پہلی مرتبہ دیکھ رہا ہوں

چیف منسٹر صاحب آرڈر دے رہے ہیں لیکن اسکو قبول نہیں کیا جاتا۔ اخر یہ گورنمنٹ ہے یا کیا ہے؟ بڑے افسوس کی بات ہے چیف منسٹر صاحب آرڈر دیتے ہیں اور ٹیلیفون بھی کرتے ہیں، لیکن ان کے آرڈر کو قبول نہیں کیا جاتا۔ اس گورنمنٹ کا یہ حال ہے۔ پڑھے لکھے شہری بیروز گاری کو دور کرنے کیلئے ڈاکٹر ایم چنا ریڈی صاحب جو سابق چیف منسٹر تھے انہوں نے سٹون قائم کیا تھا تا کہ اس سے بیروزگاری دور ہو لیکن آپ بیروز گاری ابھی دور نہ رہے ہیں جو لوگ روزگار سے ہیں انہیں بھی بیروزگار کیا جا رہا ہے۔ کیا آپ کی گورنمنٹ الٹی چل رہی ہے؟ کیا بیروز گاری کو دور کر رہے ہیں یا بیروز گاری بڑھا رہے ہیں؟ یعنی کم سے کم میں چاہتا ہوں کسی پر مجھے تنقید کرنا مقصود نہیں ہے لیکن میں یہ کہنا چاہتا ہوں کہ جب ایک آئی۔اے۔ایس آفیسر کو ایک سال کی ٹریننگ دی جاتی ہے تو میں چاہتا ہوں کہ اسمبلی میں پھر ایک ایسا ہی ٹریننگ اسکول ~~سمجھنے~~ تاکہ ہر ~~ٹریننگ~~ ... جو نئے نئے منسٹر آتے ہیں کہ کس طریقہ سے کام چلائیں۔ ورنہ نئے نئے منسٹر آئینگے اور جس سے ہم لوگوں کو نئی نئی تکالیف پیش آ رہی ہیں۔ پبلک میں ہم بر ے ہو رہے ہیں کم سے کم ان لوگوں کیلئے کوئی ٹریننگ اسکول قائم کریں تاکہ ان لوگوں کو معلوم ہوں کہ کس طریقہ سے کام چلائیں۔ یہ لوگوں کو بیروزگار کر رہے ہیں۔ چیف منسٹر صاحب آرڈر دیتے ہیں لیکن کوئی سننے والا ہی نہیں ہے۔ ایسی ہی ایک چیز بودھن میں ہوئی، وہاں دوکانوں کو توڑ پھوڑ کیا گیا چیف منسٹر نے کلکٹر کو ٹیلیفون کئے لیکن کلکٹر نے کہا کہ میں ٹیلیفون پر سننا نہیں چاہتا تحریری آرڈر لے کر آئیں۔ آخر یہ گورنمنٹ چل رہی ہے یا اور کچھ؟ پہلے کے چیف منسٹر تھے انہوں نے آرڈر دیا تھا کہ اگر کوئی پبلک اسپیچ کے اندر اگر جو کوئی بھی منسٹر کچھ بھی بات کریں تو اسکو پالیسی اسٹیٹمنٹ سمجھا جائے۔ لیکن آجکل یہ عالم ہے کہ منسٹر کچھ بھی کہے کوئی بھی سننے والا نہیں ہے۔ تو پھر یہ آپ کی گورنمنٹ کس طریقہ سے چل رہی ہے

شری سید باقر آغا ۔ جس کا ابھی ابھی اویسی صاحب ذکر کر رہے تھے کہ چیف منسٹر صاحب کو ٹیلیفون کرنے کے باوجود [illegible] سے نہیں سنا ۔ میں ایک دوسری مثال دیتا ہوں [illegible] وزیر [illegible] بیٹھے ہوئے ہیں ان سے پوچھیئے کہ جب [illegible] توڑ رہی تو منسٹر صاحب نے [illegible] صاحب کو ٹیلیفون کیا [illegible]

ہم دو روز تک خاموش رہیں تا کہ چیف منسٹر صاحب سے جو نمائندگی ہو رہی ہے اس نمائندگی کے بعد کرنا ۔ ان کے فون کرنے کے باوجود کلکٹر نے نظر انداز کر دیا ۔ بوڑے غریبوں کی جھونپڑیوں کو اور دوکانات کو توڑ پھوڑ کر پھینک دیا گیا ۔ پوچھیئے اگر میں غلط کہہ رہا ہوں ۔ میں منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ جو سچ ہے بتلائیں ۔

శ్రీ పి. మహేంద్రనాథ్ :- గౌరవ సభ్యులు నిజామాబాద్‌లో అలా జరగకుండా చూడవలసిందని నాకు చెప్పిన మాట సత్యం. నేను కలెక్టరుగారికి చెప్పాను. బోధన్‌లో గుడిసెల విషయం గురించి నాకు చెప్పలేదు. బోధన్ విషయం కలెక్టరుకు నేను చెప్పలేదు.

شری سید باقر آغا ۔ شاید بودھن اور نظام آباد کا کلکٹر ایک ہی ہے ۔

شری سلطان صلاح الدین اویسی ۔ میں یہ بولنا چاہتا ہوں کہ نظام آباد اور بودھن کا کلکٹر ایک ہی ہے اسلئے میں کہتا ہوں کہ ان منسٹروں کو ٹریننگ دیں ۔ کیا نظام آباد کے اندر بودھن نہیں ہے تو پھر بودھن کیا نیلور ضلع میں ہے ۔

شری پی مہندر ناتھ ۔ عزز ممبر پہلے سمجھنا چاہئیے ۔

شری سلطان صلاح الدین اویسی ۔ کیا بودھن نظام آباد کے اندر نہیں آتا ؟ میری سمجھ میں نہیں آتا کس طریقہ سے حکومت چل رہی ہے ۔

SRI CH. VENKATARAMA JOGIAH :- Sir, there is no Union of workers in SETWIN which is recognised by the management. Some time back in beginning of 1983 a group of employees formed an association under the name and style "SETWIN EMPLOYEES UNION". Two employees viz. Sri P. Subba Rao

and Sri R. Sambi Reddy who had been temporarily appointed in the SETWIN organisation claimed to be President and Vice President respectively of the above mentioned union. The Services of Sri P. Subba Rao, Clerk working in Accounts Section were terminated on 15-4-83 on the ground that his temporary services were no more required in the SETWIN organisation. The services of Sri R. Sambi Reddy, Stores clerk under Setwin Home Service were also terminated on the ground that he is services were not required with effect from 28-5-1983.

On a petition from Sri P. Subba Rao, Government issued directive to the Chairman and Managing Director on 15 7-1983 that Sri P. Subba Rao retrenched employee be re admitted to duty by observing due seniority of the retrenched persons subject to his withdrawal of writ petition filed by him in High Court. Government have also issued directive to reinstate Sri R. Sambi Reddy on his representation subject to Setwin drawing seniority list of various categories of its employees and following retrenchment exercise as per seniority list.

In the meanwhile as the term of the then Chairman and Managing Director, SETWIN has come to a close the Government have reconstituted the Board of Management of Setwin by appointing a Senior I. A. S. Officer as Chairman and Managing Director relieving the then Chairman and Managing Director on 21-7-1983 A.N. The Chairman and Managing Director in pursuance of the instructions issued by Government has undertaken the reorganisation of Setwin set up and also streamline the administrative cost and welfare activities. In that context the Chairman and Managing Director got a seniority list of Ministerial, Class IV, Instructors etc. worked out and surplus staff on rolls were given retrenchment orders with retrenchment benefits. Persons senior to Sri P. Subba Rao were also retrenched in the process of reorganisation. In regard to Sri R. Sambi Reddy who was working in the Home Service Wing of Setwin the Home Service unit itself has been closed down.

Retrenchment orders were issued only to surplus employees under Setwin and those working in non viable commercial schemes like Home Service Booths in accordance with Rule 79 and 25 F of the Industrial Disputes Act. In this connection it may be stated that writ petition filed by 26 retrenched employees was also disposed of by the High Court in favour of Setwein. Due process of Law has been adhered to while implementing the retrenchment policy.

According to the Managing Director at present there are no bogus, fictitious or benami persons who are drawing salaries in Setwin. The M. D. also informed that according to the records in Accounts section of Setwin no expenditure was booked under Setwin employees welfare Association.

Sri Subba Rao and Sri Sambi Reddy have again approached the Government contending inter-alia that some of the juniors to them are working and requested to their reinstatement. The Government have directed the Managing Director, Setwin to reinstate Sri Subba Rao and Sambi Reddy former employees of Setwin as per rules and as per their seniority among the retrenched employees if they are seniors to those still continuing in service subject to their termination at appropriate time under the retrenchment process. This issue is engaging the attention of the Managing Director for taking further action.

శ్రీ ఎన్. ఇంద్రసేన రెడ్డి :- అధ్యక్షా, ఫండమెంటల్‌గా మేము లేవదీసిన కొన్ని పాయింట్సుకు వారు రిప్లయి చెప్ప లేదు. సీనియారిటీ లిస్టు ప్రింటు చేసిన దానినిబట్టి తీసుకుంటున్నాము అంటున్నారు. కొంత మందిని తీసివేసేప్పుడు హోం సర్వీస్ డిపార్టుమెంటును ఎత్తివేశాము కాబట్టి దానిలో నుండి తీశాము అంటున్నారు. జడ్జిమెంటులో యీ తీసివేసే పద్ధతి సరైనది కాదని స్పష్టం చేసిన విషయం వాస్తవమా? అదే రకంగా యీ డిపార్టుమెంటులోకి బయటి వారిని తీసుకవచ్చి పని చేయిస్తున్న విషయం వాస్తవమా? వారికి ఎక్కువ జీతాలు యిస్తున్న విషయం వాస్తవమా? వారిని రిట్రెంచ్ చేయడం ఎందుకు, బయటివారిని తీసుకురావడం దేనికి వారికి ఎక్కువ జీతాలు యివ్వడం దేనికి? సెట్విన్‌లో మొత్తం సీనియారిటీ లిస్టు ప్రకారం పోతున్నారా? హోం సర్వీస్ లాంటివి ఎత్తివేస్తున్నారు. యూనియన్ లీడర్స్ పైన కక్ష పెట్టుకొని వారిని తీసివేయడములో అర్థం ఏమిటి?

శ్రీ సి.హెచ్. వెంకటరామ జోగయ్య :- ఈ సెట్విన్‌లో పని చేసే ఎక్కువ మంది వర్కర్సు పీస్ రేట్ వర్కర్స్, ప్యూర్లీ టెంపరరీ వర్కర్స్, దానిలో ప్రొడక్షను యూనిటు, ట్రైనింగు ప్రోగ్రాం, సెల్ఫ్ ఎంప్లాయిమెంటు, యాంటి పావర్టీ స్కీం టాస్క్ ఫోర్సు, యీ విధంగా చాలా వున్నవి. దానిలో ఒక ప్రొడక్షను స్కీం తప్పితే మిగతా అన్ని కూడ వర్కింగ్ సరిగా లేక లాసెస్ లో రన్ అవుతున్నాయి. రీ ఆర్గనైజేషను చేయవలసిన అవసరం ఏర్పడింది. ఇందాక మెన్షన్ చేసినట్లుగా కొత్తగా వచ్చిన యం. డి. చైర్మన్, సీనియారిటీ లిస్టు తయారు చేసి దాని ప్రకారం ఎక్కడైతే సూపర్ ప్లాన్‌గా వున్నారో అక్కడి వారిని తీసివేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేన రెడ్డి :- బయటి నుండి ఎంత మందిని ఎందుకు తీసుకు వచ్చారు ?

శ్రీ సి.హెచ్. వెంకటరామజోగయ్య :- ఇండస్ట్రీస్ డిపార్టుమెంటువారి దగ్గర మొట్టమొదట కొన్ని యూనిట్లు వుండేవి. సెట్విన్ ఏర్పాటు చేసినప్పుడు ఇండస్ట్రీస్‌కు సంబంధించిన యూనిట్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అప్పుడు అక్కడి నుండి 200 మంది వుద్యోగులను ట్రాన్స్‌ఫర్ చేశారు. సెట్విన్ ఏర్పాటు చేసిన తరువాత 325 మంది వుద్యోగులను ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడి నుండి ట్రాన్స్‌ఫర్ అయినవారు గాని కొత్తగా తీసుకురాలేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనరెడ్డి :- డిప్యూటేషను మీద వేరే డిపార్టుమెంటు నుండి యీ డిపార్టుమెంటుకు తీసుకువచ్చారా ? వారికి జీతాలు ఎక్కువ యిస్తున్న విషయం వాస్తవమా ? జడ్జిమెంటులో యిది తప్పు అని చెప్పిన విషయం వాస్తవమా ?

శ్రీ సి.హెచ్. వెంకటరామజోగయ్య :- నేను చెప్పిన యిన్ఫర్మేషను గాకుండా అదనంగా సెట్విన్ ఏర్పాటు అయిన తరువాత మరి డెప్యూటేషను మీద ఎవరిని తీసుకు వచ్చారో నావద్ద యిన్ఫర్మేషనులేదు. తరువాత తెప్పించుకొని సభ్యులకు యిన్‌ఫార్మ్ చేస్తాను.

شری خواجہ ابو سعید ۔ معاملہ کیاتھا ان کو معلوم نہیں ہے آپ اس چیز کو دیکھ رہے ہیں ۔ منسٹر صاحب صحیح طریقہ سے جواب نہیں دے رہے ہیں ۔ اسلئے اس سوال کو ہولڈ اوور کیا جائے ۔

شری باقر آغا ۔ میں برابر ریکویسٹ کر رہا ہوں کہ اس سوال کا جواب چیف منسٹر صاحب دینا چاہئیے کیونکہ یہ منسٹر صاحب کو جواب دینا نہیں آرہا ہے اس لئے کہ یہ معاملہ ان کا نہیں ہے اس لئے یہ منسٹر صاحب ٹھیک طریقہ سے جواب دے نہیں پا رہے ہیں ۔

శ్రీ సి. హెచ్. వెంకటరామ జోగయ్య :- 329 క్రింద వారు ప్రభుత్వం నుండి ఏ సమాచారం అయితే రాబట్టుకోవాలనుకున్నారో రిలవెంటు వున్నంతవరకు సమాధానం చెప్పాను. ఈ మధ్యన డెప్యూటేషను మీద తీసుకొని వచ్చారా, కోర్టు యిచ్చిన జడ్జిమెంటులో ఏమి రిమార్కులు వున్నవి అనే దానికి సంబంధించి యిన్ఫర్మేషను లేదు. దాని గురించి క్వశ్చన్ వేయండి ప్రెసిడెంటును సెక్రటరీని రిట్రెంచ్ చేశారు, ఒకరిద్దరిని జాయిన్ చేసుకున్నారు, వీరిని ఎందుకు జాయిన్ చేసుకోలేదనేది వారి ప్రశ్న. సీనియారిటీ ప్రకారముగా వారికి అర్హత వుంటే తీసుకోండి అని ప్రభుత్వం చెప్పింది.

Re : Retrenchment of employees in Setwin Organization.

ప్రభుత్వం దగ్గర ఉన్న యిన్ఫర్మేషన్ యేమిటంటే, యింతకన్నా జూనియర్స్‌ను కూడా టెర్మినేట్ చేసినారని. వీరికి రీ యినిస్టేట్‌మెంట్ అనేది గతంలో జరగలేదని అంటున్నారు. అధ్యక్షా 2, 3 రోజుల క్రితం ప్రభుత్వం నుంచి మరల ముఖ్యమంత్రిగారు ఎగ్జామిన్ చేసి వీరిని చేర్చుకోవడానికి అవకాశం ఉంటే చేర్చుకోమన్నారు. కనుక ఎం.డి. గారు దీనిని పరిశీలన చేస్తున్నారు. దీనికి సంబంధించిన యినస్ట్రక్షన్స్ నిన్ననో, మొన్ననో అందినాయి. కనుక ప్రభుత్వం దగ్గర నుంచి వీరిని రీ-యినిస్టేట్‌మెంట్ చేసుకోండి. ప్రొవైడెడ్ దెయిర్ సినియారిటీకి లోపం లేని పద్ధతిలో అన్నది ఎగ్జామిన్ చేస్తున్నారు. కనుక దీనికి సంబంధించిన యిన్ఫర్మేషన్ యివ్వడం జరిగింది. మరి వారు అడిగినదానిలో డెప్యుటేషన్ మీద యేవరిని తీసుకుంటున్నారనేది ఎకౌంట్స్ ఆఫీసర్స్‌ను డెప్యుటేషనుమీద తీసుకోవడం జరుగుతోంది. కాని అదర్ దేన్ లోయర్ కేటగిరి పోస్టులు డెప్యుటేషన్‌లో తీసుకోవడం జరగలేదు. లోయర్ కేటగిరి పోస్టులనేవి టెంపరరీ పోస్టులకు సంబంధించినంతవరకు సీనియారిటీ లిస్ట్ ప్రకారం తయారు చేసి సూపర్‌ఫ్లోయస్ అనుకున్న వారిని అందరినీ రిట్రెంచ్ చేయడం జరిగింది.

శ్రీ టి. సీతారాం :- ఇప్పుడు యీ డెప్యుటేషన్ మీద కొంతమందిని చెప్పుకొన్నారు. ఇప్పుడు మేనేజ్‌మెంట్‌ను అడిగినప్పుడు యేమి చెబుతున్నారంటే ఈ ఫైనాన్షియల్ కమిట్‌మెంటు గవర్నమెంటు తీసుకుంటే వీరిని తీసుకుంటామని చెప్పినారు. ఈ 30 మందిని తీసుకుంటే ఫైనాన్షియల్ కమిట్‌మెంటు గవర్నమెంటు పే చేయడానికి యిది తక్కువ మొత్తమే అవుతుంది కదా. మొత్తం 87 మంది ఉంటే అందులో కొంతమంది కోర్టు డైరక్షన్ ప్రకారం అప్పాయింట్ అవుతున్నారు. మిగిలిన 30 మందికి ఫైనాన్షియల్ కమిట్‌మెంటు ప్రభుత్వానికి యెంత అవుతుందో దానిని భరించడానికి గవర్నమెంటుకు అభ్యంతరం ఉందా ?

శ్రీ సి.హెచ్. వెంకట్రామజోగయ్య :- సూపర్‌ఫ్లోయస్ అనుకొనే వారిని అందరినీ ఒక నెల జీతం యిచ్చి రిట్రెంచ్ చేయడం జరిగింది. మరల వీరిని తీసుకోవడం అనేది యెప్పుడు వస్తుందంటే యిప్పుడు ఉన్నటువంటి యూనిట్ పని చేయడం మొదలుపెడితే మరల అవసరం అనుకొని ఫరదర్‌గా రిక్రూట్ చేయాలనుకుంటే యాజ్‌టీజ్ దీని పొజిషన్‌ను బట్టి కాని వెంటనే అప్పాయింట్ చేయడానికి లేదు.

శ్రీ టి. సీతారాం :- ఇక్కడ సెట్విన్‌లో పని చేస్తున్నటువంటి వారుకూడా కొంతమంది టెంపరరీ వారు ఉన్నారని అన్నారు. వారిని విడిచిపెట్టి వీరిని తీసివేయడంలో అంతరార్థం యేమిటి ? ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చినారు. దీనిని నెరవేర్చాలి కదా ? దీని సంగతి యేమిటి ?

Re: Retrenchment of employees in Setwin Organization.

శ్రీ మహబూబ్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట) :- ఈ గవర్నమెంటు వచ్చిన తర్వాత సెట్విన్ అంతా వైండప్ చేస్తున్నారు. ఈ సెట్విన్ చెన్నారెడ్డిగారి హయాంలో ఆర్గనైజ్ అయింది. ఈ సెట్విన్ ఎంప్లాయ్‌మెంట్ ఫర్ ట్విన్ సిటీ అని వుండేది. అప్పుడు ఖాదర్ అలీఖాన్ రిటైర్డ్ ఐ. ఎ. ఎస్. ఆఫీసరు మేనేజింగ్ డైరెక్టరుగా ఉండేవారు. ఈ ఖాదర్ అలీఖాన్‌ను తీసివేసి మేము యిప్పుడు యివంతా గోల అవుతుందని అంటే మైనారిటీస్ నుంచి ఎవరో ఒకరిని మేనేజింగ్ డైరెక్టరుగా పెట్టినారు. కొన్ని రోజుల తర్వాత ఆ మైనారిటీస్ ఐ. ఏ. ఎస్. ఆఫీసరు వీరిని యీ తెలుగుదేశం ప్రభుత్వం తీసి సెట్విన్‌ను వైండప్ చేస్తున్నారు. దీనిలో 100 ప్రోగ్రామ్స్ ఉంటే యిదంతా వైండప్ అయినారు. శ్రీ ఎన్. టి. రామారావుగారు వచ్చిన తర్వాత యీ సెట్విన్ వైండప్ అవుతున్నది. కనుక ముఖ్యమంత్రిగారికి యెప్పుడు అవకాశం ఉంటే అప్పుడు దీనిమీద ఒక గంటసేపు చర్చించడానికి అవకాశం యివ్వాలి.

శ్రీ సిహెచ్. వెంకటాద్రిపజోగయ్య :- ఇంతకు ముందు మనవి చేసినాను. ఈ సెట్విన్ ఒక ప్రొడక్షన్ స్కీము తప్పితే మిగిలిన స్కీమ్స్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ కాని, హోమ్ సర్వీసు కాని, ట్రైనింగ్ కాని, ట్రాన్స్‌పోర్టు కాని యివన్నీ సక్రమంగా పని చేయడం లేదు. దీనివల్ల నష్టాలు వస్తున్నాయి. అందువల్ల దీనిలో హోమ్ సర్వీసును పూర్తిగా ఎత్తివేయడం జరిగింది. ట్రాన్స్‌పోర్టు విషయంలో కూడా పెద్ద బస్సులు, ఆర్. టి. సి. కి హేండోవర్ చేయడం జరిగింది. మినీ బస్సులు విషయంలో కూడా ఆలోచన జరుగుతోంది. అది కోర్టులో ఆగింది. ఈ విధంగా కొత్తగా చైర్మన్‌ను, మేనేజింగ్ డైరెక్టర్‌ను వేసిన తర్వాత యివన్నీ పరిశీలన చేసి యేమిచేయా లన్నప్పుడు దీనిని సక్రమంగా చేయడానికి ఆయన ప్రయత్నం చేసినారు. ప్రస్తుతం ప్రొడక్షన్ యూనిట్స్ బాగా పని చేస్తున్నాయి. ఇప్పుడున్నటువంటివి సెల్ఫ్ ఎంప్లాయ్ మెంటు స్కీమ్స్, ట్రైనింగ్ స్కీమ్ కొంతవరకు రన్ చేస్తున్నాము. పొటన్షియల్‌గా ఉండాలి, ఎకనామిక్‌గా చూసుకోవాలి, యీ వయబిలిటీ చూసుకోవాలి, యివన్నీ చూసు కొని చేయవలసిన పనులు. కాని యివి నష్టాలలో రన్ అవుతున్నాయి. కనుక దీనిని ప్రభుత్వం మీద భారం వేయవలసిన అవసరం వుంటుంది. కాని ప్రభుత్వంమీద భారం వేయడం మంచిదికాదు. ఈ రిట్రెంచ్ చేయబడిన వారు ప్యూర్లీ పీస్ రేట్ వర్కర్స్. అక్కడ, యూనిట్ సక్రమంగా పనిచేయాలంటే యీ రిట్రెంచ్‌మెంటుచేయాలి తప్పితే there is no alternative for the Government.

అంతకన్నా చేయగలిగేదేమీలేదు. మనము వారికి రూల్స్ ప్రకారం ఒక నెల జీతం యిచ్చి పంపించడం జరిగింది. వారిని అంతకన్నా యేమి చేస్తారు.

Re - Retrenchment of employees in SETWIN Organization.

శ్రీ టి. సీతారాం :- వారు టెంపరరీగా అప్పాయింట్ అయినారు కాబట్టి రిమూవ్ చేసినామన్నారు. ఇప్పుడు టెంపరరీ బేసిస్ మీద పని చేస్తున్న ఎంప్లాయీస్ చాలామంది ఉన్నారు. వారిని విడిచి పెట్టి వీరిని ప్రత్యేకించి తీసివేయడంలో అంతరార్థం యేమిటి? వీరిని తీసివేయడంవల్ల ఫైనాన్షియల్ కమిట్‌మెంటు యెంత?

శ్రీ సి. హెచ్. వెంకట్రామజోగయ్య :- సినియారిటీ ప్రకారంగా జూనియర్స్‌ను తీసివేసినారు. కాని యెవరిని పడితే వారిని తీసివేయడం లేదు. అవసరం లేదు అనుకున్నవారిని జూనియర్స్‌ని తీసివేసినారు.

